Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
7-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:12
సంచిక: 362

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు.

రిపబ్లికన్ పార్టీ 292

డెమొక్రటిక్ పార్టీ 223

స్వింగ్ స్టేట్స్ అన్నీ ట్రంప్ పరమే

జనవరి 6న అధికారిక ప్రకటన


20వ తేదీన ప్రమాణస్వీకారం

స్వర్ణయుగం తెస్తా: ట్రంప్

**న్యూయార్క్, (క్రైమ్ మిర్రర్):** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం

## ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



# దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

## నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ

## సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే

## విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని..

## సిఎం సహాయనిధికి అపెక్స్ బ్యాంకు కోటిన్నర విరాళం

కొడుకు వివాహానికి ఆహ్వానించిన కాసాని జ్ఞానేశ్వర్

# గోదావరి జలాల తరలింపులో కీలక నిర్ణయం

గండిపేట, హిమాయత్ సాగర్‌లకు గోదావరి జలాల తరలింపు

కేశవాపూర్ రిజర్వాయర్ టెండర్ రద్దు చేసిన ప్రభుత్వం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం

మిగతా 2లో

## తెలంగాణలో కులగణన

# సర్వే ప్రారంభం

సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది

దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు

జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది.





# ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఓకే

ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం

వెయ్యికోట్లు పెట్టుబడులు లక్ష్యంగా పాలసీ

అమరావతి పరిధి పెంచుతూ కేబినేట్ ఆమోదం

వివరాలు వెల్లడించిన మంత్రిపార్థసారది

మిగతా 7లో




# హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు

స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి

బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని..

## ఈ ప్రభుత్వం అశాశ్వతం..

# మేమే శాశ్వతం

వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే

ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం

కెటిఆర్ ఘాటు హెచ్చరికలు





## మహిళలకు కలిసిరాని అధ్యక్ష పీఠం

రెండున్నర శతాబ్దాల్లో అందని ద్రాక్ష

హిల్లరీ క్లింటన్, కమలా హారిస్‌లకు దక్కని ఊరట




# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్



(మొదటి పేజీ తరువాయి)

131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి.అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్‌నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెల్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది. సెనేట్‌లో మెజార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన 51 మంది, డెమోక్రటిక్ పార్టీకి చెందిన 42 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 270 ఎలక్టోరల్ ఓట్ల మెజారిటీ మార్కును అధిగమించారు. యునైటెడ్ స్టేట్స్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

# మహిళలకు కలిసిరాని అధ్యక్ష పీఠం

(మొదటి పేజీ తరువాయి)

**వాషింగ్టన్, (క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్ష పదవికి మహిళా అధినేతను ఎన్నుకోవాలన్న ప్రయత్నం ఫలించడం లేదు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మహిళలు పోటీ చేసేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. కొందరు అభ్యర్థిత్వానికి పోటీ పడి ఓడిపోగా.. మరికొందరు మాత్రం అధ్యక్ష బరిలో నిలిచి పరాజయం పొందారు. 248 ఏళ్ల ఆ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇప్పటి వరకూ 'వుమెన్ ప్రెసిడెంట్' పాలన లేదు. ఈ అగ్ర పీఠం కోసం కొందరు మహిళలు పోటీ పడినప్పటికీ.. విజయ తీరాలకు చేరుకోలేక పోయారు. తాజాగా భారత సంతతి వ్యక్తి కమలా హారిస్ కూడా డొనాల్డ్ ట్రంప్‌నకు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ అధ్యక్షపీఠానికి దూరంగానే ఉండిపోయారు. సర్వేలన్నీ కమలవైపు మొగ్గుచూపినా ట్రంప్ విజయం సాధించారు. సింగపూర్, ఫిన్లాండ్ సహా అనేక దేశాల్లో మహిళలే సారథులు ఉండి దేశాన్ని నడిపిస్తున్నారు. కానీ, అమెరికాలో మాత్రం మహిళలు ఓటు హక్కు పొందేందుకే అనేక ఏళ్లు వేచిచూడాల్సి వచ్చింది. 1920లో అమెరికా మహిళలకు ఓటు హక్కు లభించినప్పటికీ.. అది కొందరికే పరిమితమైంది. ఏళ్ల పోరాటం అనంతరం చివరకు 1960ల్లో అన్ని వర్గాల మహిళలకు అమెరికాలో ఓటు హక్కు దక్కింది. ఈ క్రమంలో రాజకీయ చైతన్యం పొందిన వారు.. చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ అధ్యక్ష పీఠానికి మాత్రం దగ్గర కాలేకపోతున్నారు. గతంలో మార్గరేట్ చేస్ స్మిత్, షెల్లీ చిసమ్ అధ్యక్ష అభ్యర్థిత్వాని కి పోటీ పడ్డారు. ఇక హిల్లరీ క్లింటన్, కమలా హారిస్ ఎన్నికల వరకూ చేరుకొని ఓటమి చవిచూశారు. 2016లో హిల్లరీ క్లింటన్ అధ్యక్ష పీఠానికి దరిదాపుల్లోకి వచ్చినట్లే వచ్చి ఓడిపోయారు. అప్పటి ఎన్నికల్లో ట్రంప్ కంటే 30 లక్షల ఎక్కువ ఓట్లు సంపాదించారు. కానీ కీలకమైన ఎలక్టోరల్ కాలేజీలో మాత్రం ఆయన కంటే వెనుకబడిపోయారు. తాజాగా కమలా హారిస్‌కు ట్రంప్‌నకు గట్టి పోటీ ఇచ్చారు. అయినప్పటికీ పాపులర్, ఎలక్టోరల్ ఓట్లలో వెనుకబడిపోయిన కమల.. అధ్యక్ష పీఠాన్ని చేరుకోలేక పోయారు. ఈ క్రమంలో గతంలో అధ్యక్ష పీఠం కోసం ప్రయత్నించిన మహిళా నేతలను పరిశీలిస్తే.. 1964లో తొలిసారి మార్గరేట్ చేస్ స్మిత్ అనే మహిళ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడ్డారు. కానీ అభ్యర్థిత్వమే దక్కలేదు. ఆమే అధ్యక్ష పీఠానికి తొలి పోటీదారుగా నిలిచారు. 1968లో... షెల్లీ చిసమ్ తొలి నల్లజాతి మహిళా సెనెటర్‌గా ఎన్నికయ్యారు. 1972లో ఆమె డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీలో ఉన్నట్లు ప్రకటించారు. కానీ ఆమెకూ చుక్కెదురే అయింది. 1980లనాటికి అమెరికాలో ఫెమినిజం ఊపందుకుంది. ఫలితంగా 1984లో తొలిసారిగా... డెమోక్రాటిక్ పార్టీ తరఫున గెరాల్డిన్ ఫెరారో... అధ్యక్ష అభ్యర్థిగా నిలిచారు. కానీ ఓడిపోయారు. కానీ మహిళల తరఫున అడుగైతే ముందుకు పడింది. 2008లో.. హిల్లరీ క్లింటన్ డెమోక్రాటిక్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కానీ పార్టీ అభ్యర్థిత్వం సంపాదించుకోలేకపోయారు. 2016లో పోటీ చేసి ఓటమి చవిచూశారు. తాజాగా అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన కమలా హారిస్.. చివరకు పరాజయం పాలవడంతో అధ్యక్ష పీఠాన్ని చేరుకోలేకపోయారు. మొత్తంగా ఇన్నేళ్లచరిత్రలో ఒక్కసారి కూఆ మహిళలు అధ్యక్షుడుగా ఎన్నిక కలేదు. శ్రీలంక,భారత్, పాక్, బంగ్లాలో మహిళలుఉన్నత పదవుల్లో రాణించారు.

# ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

న్యూఢిల్లీ,నవంబర్6(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారని ఎక్స్ లో ట్విట్ చేశారు. తమ మైత్రి వల్ల భారత్-అమెరికా బంధం బలోపేతం అవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల జీవితాలు మెరుగుపరుద్దమని, ప్రపంచ శాంతి, సుస్థితర, శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ దుందుభి మోగిస్తున్నారు. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ 270 దాటేశాడు.. స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ సత్తా చాటారు. ఈ ఫలితాలపై ట్రంప్ కూడా స్పందించాడు. తన జీవితంలో ఇలాంటి క్షణం ఎప్పుడూ చూడలేదని, అమెరికా ప్రజల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు. అమెరికా ప్రజలు ఇలాంటి విజయాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. అమెరికాకు పూర్వవైభవం తెస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేస్తానని, తన గెలుపుతో అమెరికాకు మేలు జరుగుతుందన్నారు. స్వింగ్ రాష్ట్రాల్లో తాను ఊహించిన దానికంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెపుకొచ్చారు. తనకు 315కు పైగా ఎలక్టోరల్ ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సెనెట్‌తో పాటు కాంగ్రెస్‌లో కూడా తమకే ఆధిక్యమని ఉందన్నారు. కొత్త చట్టాలను తీసుకురావడానికి తమకు ఇబ్బందులు లేవని, అమెరికాకు స్వర్ణయుగాన్ని తీసుకొస్తామని చెప్పారు. అసాధ్యాన్ని అమెరికా ప్రజలు సుసాధ్యం చేశారన్నారు. ఎవరైనా చట్టబద్ధంగానే దేశంలోకి రావాలని, సరిహద్దులను నిర్ణయిస్తామన్నారు. మస్క్ సహా తన విజయం కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తన విజయంలో ఎలాన్ మస్క్‌దే కీలకపాత్ర ఉందని, అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలాన్ మస్క్ అని కొనియాడారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ తనకు సరైన ఛాయిస్ అని చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కెర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు.

# దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం సహాయనిధికి అపెక్స్ బ్యాంకు కోటిన్నర విరాళం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ పాలకవర్గం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటిన్నర(రూ. 1,51,01,116 ) విరాళం అందించింది. బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను టీజీ కాబ్ పాలవర్గం సభ్యులు కలిశారు. ఈ మేరకు విరాళం చెక్కును అందజేశారు. సీఎంను కలిసిన వారిలో ఎం రవీందర్ రావు, వైస్ చైర్మన్ కే. సత్తయ్య, పలువులు డైరెక్టర్లు ఉన్నారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత కాసాని జ్ఞానేశ్వర్ కుటుంబసమేతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు.

## గోదావరి జలాల తరలింపులో కీలక నిర్ణయం

రిజర్వాయర్ టెండర్ల విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేన్, అర్బన్ డెవెలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది.

# ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం

హైదరాబాద్,నవంబర్6(ఆర్ఎన్ఎ): ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్టక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చు కున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు.

## మామునూరు ఎయిర్‌పోర్టుకు ఇక మహర్దశ

### పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా నిర్మాణం

### అధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మామునూరుకు ఇక మహర్దశ పట్టనుంది. దీనిని పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. దీంతో ఈ ప్రాంత ప్రజల అవసరాలతో పాటు, పర్యాటకంగా మంచి ఫలితం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్‌లోని మామునూర్ ఎయిర్ పోర్ట్ కోసం భూసేకరణను త్వరితగతిన పూర్తిచేసి.. మూడేళ్లలో విమానాశ్రయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాత్కాలిక ఏర్పాట్ల కన్నా భవిష్యత్ అవసరాలను దృష్టిలోపెట్టుకొని ఎయిర్ పోర్ట్ నిర్మాణపనులు పూర్తిచేయాలని సూచించారు. సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మామునూర్ ఎయిర్ పోర్ట్‌పై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ 15 రోజులకోసారి పనుల పురోగతిపై తాను సమీక్ష చేస్తానని మంత్రి తెలిపారు. విమానాశ్రయాన్ని నిర్మించి వదిలేయకుండా విమానాల రాకపోకలపై దృష్టిపెట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఉన్నతాధికారులకు సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌ను ఉడాన్ పథకంతో అనుసంధానం చేసి ఇతర పెద్ద పట్టణాలతో రాకపోకలకు అనువుగా మార్చాలన్నారు. యునెస్కో సైట్ రామప్ప, భద్రకాళీ, వెయ్యిస్తంభాల దేవాలయం ఇతర కాకతీయ కట్టడాలతోపాటు టెక్స్ టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి స్వయంగా మామునూర్‌కు వచ్చి ఎయిర్ పోర్ట్ స్థితిగతులను పరిశీలిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ది కోసమే కులగణన

### ఇచ్చిన హామీలను అమలు చేయరెందుకు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఏలేటి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భాజపా కులగణనకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కేవలం కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసమే కులగణన చేస్తున్నారని ఆయన విమర్శించారు. దీనిపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా? అని నిలదీశారు. వాటిని నెరవేర్చకుండా కులగణన పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అది ఏమయ్యిందో ఎందుకు నిలదీయడంలేదన్నారు. 42శాతం శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఎందుకు అమలుచేయడం లేదన్నారు. ప్రభుత్వం కోర్టుల పేరు మీద తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. మంత్రి పదవుల్లో ఎంతమంది బీసీలున్నారని నిలదీసారు. ప్రభుత్వానికి రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు. కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలి. స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కులగణన చేపడుతున్నారా? రూ.20 వేల కోట్ల బీసీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలి. సమగ్ర సర్వే పేరుతో గతంలో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో రేవంత్ సర్కార్ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇటీవల రాష్ట్రానికి రాహుల్ గాంధీ వచ్చారు. ఆయనకు కులగణన గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? కుల గణనపై ఓపెన్ డిబేట్‌కు ముఖ్యమంత్రి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అందులో పాల్గొనేందుకు ఎక్కడికి రమ్మంటారో ఆయన చెప్పాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. కాగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ స్కీములపై ఆధారపడుతోందని అన్నారు.

## మద్దెల చెరువు సూరి హత్య కేసు

## జీవిత ఖైదీ భాను కిరణ్‌కు బెయిల్

### చెంచల్‌గూడ జైలునుంచి విడుదల

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మద్దెల చెరువు సూరి హత్య కేసులో ప్రధాన నిందితుడు భాను కిరణ్ విడుదలయ్యాడు. దాదాపు 12 ఏళ్ల తర్వాత భానుకిరణ్ చంచల్‌గూడా జైలు నుంచి విడుదలై బయటకు వచ్చాడు. సూరి హత్య కేసులో 12 ఏళ్ల పాటు జైలులో ఉన్న భానుకు ఇటీవల న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి రిలీజ్ అయ్యాడు. సీఐడీ ఆమ్స్ ఆక్ట్ కేసులో నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సూరి మర్డర్ కేసులో న్యాయస్థానం జీవిత ఖైదు విధించగా.. 12 సంవత్సరాలు గా భానుకిరణ్ చంచల్ గూడ జైలులోనే ఉంటున్నారు. గత 12 ఏళ్లుగా జైలులోనే ఉన్నానని తనకు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా భాను కిరణ్ సుప్రీం కోర్టు, హైకోర్టును ఆశ్రయించాడు. అయితే బెయిల్‌పై స్థానిక కోర్టులో తేల్చుకోవాలని సుప్రీం న్యాయస్థానం తెలిపింది. ఈనెల 11న ఈ కేసు కూడా విచారణకు రానుంది. 2011 సంవత్సరంలో జరిగిన మ్దదెల చెరువు సూరి హత్య కేసులో భాను కిరణ్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. 2018 డిసెంబర్‌లో ఆయనకు నాంపల్లి కోర్టు శిక్ష ఖరారు చేసింది. 2011 జనవరి 4న మద్దెల చెరువు సూరిని హత్య చేశాడు. అప్పట్లో ఈ వార్త పెను సంచలనంగా మారింది. దివంగత నేత, టీడీపీ ఎమ్మెల్యే పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి నిందితుడు. జనవరి 4న హైదరాబాద్ సనత్‌నగర్ నవోదయ కాలనీలో సూరిని భాను కిరణ్ కాల్చిచంపాడు. పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి ప్రధాన నిందితుడు. తన కుటుంబంలో ఉన్న అందరినీ హత్య చేశాడనే కోపంతో పరిటాల రవిని 2005లో సూరి కాల్చి చంపాడు. ఆపై పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఇక పరిటాల రవిని హత్య చేసిన కేసులో జైలు జీవితం గడిపి బెయిల్ మీద బయటకు వచ్చిన సూరిని 2011 జనవరి 4న భాను కిరణ్ కాల్చి చంపాడు. ఈ కేసును విచారించిన నాంపల్లి కోర్టు 2018లో భాను కిరణ్‌కు జీవిత ఖైదు విధించింది.

# జిల్లాలో మొదలైన సర్వే

## ఇంటింటికీ స్టిక్కర్లు అతికించిన ఎన్యుమరేటర్లు

## 9వ తేదీనుంచి పూర్తి వివరాలు సేకరణ

**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు రేవంత్ సర్కార్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో ఎన్యుమరేటర్లు తొలిరోజు తమకు కేటాయించిన ఇళ్లకు స్టిక్కర్లు అతించే పని చేపట్టారు. ఇలా ఇంటికి స్టిక్కర్లు అతికించాక 9వ తేదీ నుంచి కుటుంబాల వివరాలు సేకరిస్తారు. ఏయే ప్రశ్నలు అడిగేది కరపత్రం రూపంలో అందచేస్తున్నారు. సర్వే కోసం 80 వేల మంది ఇన్యుమరెటర్లు, 18 వేల మంది సూపర్ వైజర్లకు శిక్షణ పూర్తి అయ్యింది. సిబ్బంది..ఇంటింటికి వెళ్లి స్టిక్కర్స్ అంటించి సర్వే సమాచారం ఇన్యుమారేటర్లు ఇస్తున్నారు. నవంబర్ 9 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మొదలు పెట్టనున్నారు. సర్వేలో మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబ సమాచారం సేకరణ ఉంటుంది. అందులో 56 ప్రధాన ప్రశ్నలు కాగా.. మరో 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి. రెండు పార్టులుగా పార్టు-1, పార్టు-2గా ఎనిమిది పేజీల్లో సర్వే పత్రాలను సిద్ధం చేశారు. పార్టు-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు ఉంటాయి. సర్వేలో సాధారణ, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, రాజకీయ, కుల సమాచారం సేకరణ ఉంటుంది. పార్టు-2లో కుటుంబ వివరాలను సేకరిస్తారు. ఇందులో మొత్తం 17 ప్రశ్నల్లో ఏడు ప్రధాన ప్రశ్నలు ఉండగా, మిగిలినవి అనుబంధ ప్రశ్నలు ఉండనున్నాయి. సర్వే సందర్భంగా ఫొటోలు తీయడం - పత్రాలు తీసుకోవడం లాంటివి ఉండవు. కుటుంబం మొత్తం ఉండాల్సిన అవసరం లేదు. కుటుంబ యజమాని వివరాలు అందిస్తే చాలు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు ఇన్యుమరేటర్లు సేకరించనున్నారు. ఏ రోజు వివరాలు అదే రోజు కంప్యూటర్‌లో నమోదు కానున్నాయి. డిసెంబర్ 8 వరకు సర్వే పూర్తి అవనుంది. డిసెంబర్ 9న ప్రభుత్వానికి రిపోర్ట్ అందజేస్తారు. కులగణన కోసం డెడికేషన్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాగా.. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా కులాలవారీగా.. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి స్థితిగతులపై సమాచారాన్ని సేకరించనుంది. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ చాలాకాలంగా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, అందుకు కేంద్రం సుముఖంగా లేకపోవడంతో.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. అందులో భాగంగానే.. రాష్ట్ర పౌరులకు సంబంధించి కులాలవారీగా సమగ్ర వివరాలు సేకరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి.. తగిన ప్రణాళికలు రూపొందించి అమలుచేయడమే ఈ సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచనున్నారు.



## దళితబంధు ఇవ్వకపోతే రణరంగమే

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరిక

**హుజూరాబాద్,(క్రైమ్ మిర్రర్):** దళితబంధు రెండో విడత నిధుల విషయంలో తలతెగినా వెనకడుగు వేసేది లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. అందరికీ అండగా ఉంటా... ప్రభుత్వంతో కొట్లాడుతా. ఈ నెల 20లోగా నిధులు ఇవ్వకపోతే హుజూరాబాద్ నియోజకవర్గం రణరంగం అవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులను తిరగనివ్వబోమని స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.నాడు కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజూరాబాద్‌లోని సుమారు 20వేల కుటుంబాలను ఆదుకున్నారన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతాలను ఫ్రీజ్ చేసి దళితులను దగా చేస్తున్నదని మండిపడ్డారు. దళిత బంధు నిధుల విషయంలో కాంగ్రెస్ నాయకులు.. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు తనను కావాలని బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాల్లో పలుమార్లు దళిత బంధుపై ప్రభుత్వాన్ని నిలదీశానని గుర్తు చేశారు.

# సర్వేతో ఏ కార్డులూ పోవు

### ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు యధాతథం

### శంకర్‌పల్లిలో సర్వేకు శ్రీధర్ బాబు శ్రీకారం

**రంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే పేరుతో మహత్తర కార్యక్రమం చేపట్టిందని మంత్రి తెలిపారు. ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంతమవుతాయని చెప్పారు.



ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి సహకరించాల్నన్నారు. అందరి సలహాల మేరకు ప్రశ్నలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్‌మోడల్‌గా మారబోతుందని చెప్పారు. సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు స్వీకరించరన్నారు. ఉన్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి, ఉద్యోగ వివరాలను తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతున్నారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తున్నారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించి నట్లు తెలుస్తోంది.

# ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారం

### అక్రమాలపై కూపీ లాగుతున్న ఎసిబి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ దూకుడు పెంచింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా-ఈ రేసింగ్ అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే విచారణ చేపట్టింది. ఈ కేసులో రెగ్యులర్ ఎంక్వయిరీని మొదలుపెట్టింది. అక్రమాలు ఎలా జరిగాయి అనేదానిపై ఏసీబీ విచారణ జరుపనుంది. రెండు రోజుల్లో కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చి విచారించే అవకాశం ఉంది. ఫార్ములా-ఈ రేసింగ్ సంబంధించి రూ.55 కోట్లు విదేశీ సంస్థలకు చెల్లించినట్లు ఏసీబీ గుర్తించింది. మునిసిపల్ శాఖ వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా ఆయా విదేశీ సంస్థలు, ప్రతినిధులకు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయనున్నారు. రేస్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన గత ప్రభుత్వ పెద్దలకు కూడా నోటీసులు పంపించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్‌లో చోటుచేసుకున్నఅక్రమాలపై విచారణకు అవినీతి నిరోధక శాఖకు ప్రభుత్వం అనుమతిచ్చిన విషయం తెలిసిందే. ఈ రేస్‌లో రూ.55 కోట్లు అక్రమాలు జరిగినట్లు గుర్తించిన మున్సిపల్ శాఖ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత వచ్చే వారం నుంచి కేసుతో సంబంధం ఉన్నవారందరికీ విడివిడిగా నోటీసులు ఇచ్చి, విచారించి స్టేట్‌మెంట్లు రికార్డు చేయనున్నారు. 2023 ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీ జరిగింది. దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న రెండోసారి అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకోసం ఎంఏయూడీ రూ.55 కోట్లు చెల్లించింది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ నిర్వహణలో అక్రమాలు జరిగినట్లు గుర్తించింది. ఆర్థిక శాఖ, ఇతర విభాగాల నుంచి ముందస్తు అనుమతులు లేకుండానే విదేశీ సంస్థలకు రూ.55 కోట్లు చెల్లించినట్లుగా తేల్చింది. ఈ రేసింగ్‌లో జరిగిన అక్రమాలపై విచారణకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది. దీనిని పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## కాంగ్రెస్‌లో కాక రేపుతున్న తీన్మార్ మల్లన్న శైలి

### మల్లన్న వెనక బిజెపి నేత బండి హస్తం

### గుర్రుమంటున్న కాంగ్రెస్ ముఖ్యనేతలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యవహార శైలితోపాటు ఆయన చేస్తున్న వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతోంది. ఆయన చేస్తున్న వ్యాఖ్యలపై పలువురు కీలక నేతలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మల్లన్న వెనుక కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నారని వారు ఆరోపించారు. తెలంగాణలోని పలువురు బీజేపీ పెద్దలు తీన్మార్ మల్లన్న వెనుకు ఉండి ఈ కథ నడిపిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేష్ల చైర్మన్లు బుధవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్న వెనుక ఎవరున్నారో తమకు తెలుసునన్నారు. కొందరితో చేతులు కలిపి కాంగ్రెస్ పార్టీకి మల్లన్న అన్యాయం చేస్తున్నాడని వారు మండిపడ్డారు. ఏదో ఆశించి అది కాకపోయే సరికి మల్లన్న ఇదంతా చేస్తున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల గురించి మాట్లాడడానికి మల్లన్న ఎవరని వారు ప్రశ్నించారు. మల్లన్న తమకు నాయకుడు కావాలని ప్రయత్నం చేస్తున్నాడంటూ అతడిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాజకీయంగా మైలేజ్ కోసమే మల్లన్న ఈ విధంగా చేస్తున్నాడని పేర్కొన్నారు. మల్లన్న బీసీలకు నాయకుడు కాదని వారు స్పష్టం చేశారు. బీసీలకు అన్యాయం జరిగితే తాము ఊరుకుంటామా అని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రశ్నించారు. సరైన సమయంలో మల్లన్నపై చర్యలు ఉంటాయని వారు స్పష్టం చేశారు. మీరు మాట్లాడేది తప్పు అంటూ తీన్మార్ మల్లన్నకు ఈ సందర్భంగా వారు హితవు పలికారు. ఈ తరహా వ్యాఖ్యలు మానుకోకుంటే.. మల్లన్నను బీసీలు చెప్పుతో కొడతారని హెచ్చరించారు. రాజ్యాధికారంలో వాటా కోసం తాము సైతం కొట్లాడుతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. మిర్యాలగూడలో బీసీ గర్జన సభలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని మంత్రులను లక్ష్యంగా చేసుకుని ఘాటైన విమర్శలు గుప్పించారు. ఆ క్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అన్ని కోట్ల రూపాయిల ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఇవన్నీ ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్మును దోచుకున్నారంటూ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై తీన్మార్ మల్లన్న మండిపడ్డారు.

## ఎడిటోరియల్



# ట్రంప్ తెంపరితనమే విజయానికి బాట

### ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోని వైనం

### అంచెలంచెలుగా ఎదుగుతూ అధ్యక్షపీఠం కైవసం

న్యూయార్క్,నవంబర్6(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయ దుందుభి మోగించడంతో అభిమానుల సంబరాలు మిన్నంటాయి. పలు సర్వేలు ఆయనకు వ్యతిరేకంగానే ఫలితాలు వస్తాయని అంచనా వేసినా.. ఎలాంటి నిరుత్సాహానికి గురికాకుండా తనదైన తెంపరితనంతో ప్రచారం చేసిన ట్రంప్.. రెండోసారి అధ్యక్ష పీఠం దక్కించుకొని తన సత్తా చాటారు. పలు సంచలనాలు, వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే ట్రంప్ అమెరికా ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించి మరోసారి అధ్యక్ష పీఠం అధిరోహించబోతున్నారు. తొలి నుంచీ ఏటికి ఎదురీదే స్వభావంతో తన మనసులో భావాలను విస్పష్టంగా పైకిచెబుతూ ఒంటిచేత్తో అధ్యక్ష పోరులో నెగ్గారు. కోట్లకు పడగలెత్తిన దిగ్గజ వ్యాపారవేత్తగానే కాదు.. తెంపరితనం కలిగిన అధ్యక్షుడిగానూ ట్రంప్ అందరికీ సుపరిచితులు. రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచన 1970లలోనే ట్రంప్ బుర్రను తొలిచింది. రిపబ్లికన్ నేత, మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌కు ఆయన గట్టిమద్దతుదారు. 1987లో తాను రిపబ్లికన్ నేతగా ట్రంపే స్వయంగా ప్రకటించుకున్నారు. అయితే 1999లో ఆయన రిఫార్మ్ పార్టీకి మారారు. అందులోనే దాదాపు మూడేళ్లు కొనసాగారు. అప్పుడే ఆయన అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో నిలబడతారని ప్రచారం జరిగింది. అయితే అంతర్గత విభేదాల వల్ల ఆయన పార్టీ వీడిపోయారు. అనంతరం డెమోక్రటిక్ పార్టీలో చేరారు. కానీ అక్కడ కూడా ఆయన్ను కీలక పదవులేమీ వరించలేదు. తండ్రి ఫ్రెడ్రిక్ క్రీస్ట్ ఫ్రెడ్ ట్రంప్‌నకు జర్మనీ మూలాలు ఉన్నాయి. తల్లి మేరీ ట్రంప్ స్కాట్లాండ్ వాసి. న్యూయార్క్ నగరం పరిసరాల్లోని క్వీన్స్‌లో 1946, జూన్ 14న ట్రంప్ జన్మించారు. బాల్యంలో ఆయన చాలా చురుకుగా ఉండేవారు. దీంతో 13ఏళ్ల వయసులోనే ఆయన్ను న్యూయార్క్ సైనిక అకాడమిలో చేర్పించారు. అక్కడే చక్కని క్రమశిక్షణను అలవరుచుకున్నారు. దీంతో ఆయనలో ఆత్మవిశ్వాస స్థాయిలు కూడా పెరిగాయి. సైనిక అకాడమి నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన ఫోర్డ్హామ్ వర్సిటీలో రెండేళ్లపాటు చదువుకున్నారు. అనంతరం పెన్సిల్వేనియా వర్సిటీలోని వార్టన్ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ కామర్స్ నుంచి ఆర్థిక శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. అదే సమయంలో ఆయన తన తాతగారి సంస్థ ఎలిజబెత్ ట్రంప్ అండ్ సన్స్‌లో వ్యాపార మెలకువలు నేర్చుకున్నారు. ఇవానా (1977–92), మార్లా మాప్లెస్ (1993–99)లను ఆయన వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం మూడోభార్య మెలానియాతో జీవిస్తున్నారు. మొత్తం ఆయనకు ఐదుగురు పిల్లలు. 2009లో రిపబ్లికన్ అభ్యర్థి జాన్ మెక్ కెయిన్‌కు ఆయన బహిరంగంగా మద్దతు ప్రకటించారు. అప్పుడే, ఆయన రిపబ్లికన్ పార్టీలోకి మళ్లీ అడుగుపెట్టినట్లు స్పష్టమైంది. అయితే డిసెంబరు 2011 డిసెంబరులో తాను స్వతంత్ర అభ్యర్థినని ఆయన ప్రకటించారు. ఐదు నెలల తర్వాత మళ్లీ రిపబ్లికన్ పార్టీ తలుపుతట్టారు. అటు రిపబ్లికన్, ఇటు డెమోక్రటిక్ రెండు పార్టీలకూ ఆయన భూరి విరాళాలు ఇచ్చేవారు. గతంలో పలుసార్లు వివిధ పార్టీల తరపున అధ్యక్ష రేసులో ట్రంప్ దిగుదామనుకున్నారు. 2006, 2014ల్లో న్యూయార్క్ గవర్నర్‌గానూ పోటీ చేద్దామనుకున్నారు. 1988లో రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష పోటీదారుగా ట్రంప్‌కు మంచి అవకాశాలున్నాయని పత్రికలు కూడా విశ్లేషించాయి. అయితే, కొన్ని అంతర్గ విభేదాలు, మనస్పర్థలతో ఆయన అప్పుడు పోటీకి దిగలేదు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో అధ్యక్ష బరిలోకి దిగిన ట్రంప్‌ను ప్రతికూల పవనాలు ఉక్కిరిబిక్కిరి చేసినా తట్టుకొని నిలబడి విజయం సాధించారు. ఈసారి కూడా పలు డిబేట్‌లలో ప్రత్యర్థి కమలా హారిస్ ఆయన్ను ఇరకాటంలో పెట్టినా.. ట్రంప్ మాత్రం తనదైన తెంపరి మాటలతో, వ్యక్తిగత వ్యాఖ్యలతో ఆమెను టా÷–గ్గ్÷ట్ చేస్తూ ప్రచారంలో దూసుకెళ్లారు. అమెరికాను తిరిగి గొప్ప దేశంగా మార్చడం, అక్రమ వలసలను నియంత్రించడం, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం, యుద్ధాలకు దూరంగా ఉండాలనడం, ఆర్థిక వ్యవస్థ పునర్ నిర్మాణం.. ఇలా అనేక అంశాలపై ప్రజలకు హామీలు ఇచ్చి వారిని ఆకట్టుకొనే ప్రయత్నం చేశారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్ చేతిలో ఓటమిపాలైన తర్వాత ట్రంప్ అరెస్టు కావడంతో పాటు పలు అభియోగాలు, కేసులు సైతం ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈసారి గెలవాలన్న భారీ లక్ష్యంతో అవిశ్రాంతంగా శ్రమించిన ట్రంప్‌ను విజయం పలకరించింది.

# గెలుపు కోసం ఉచిత విన్యాసాలు !



ఎన్నికల్లో గెలవడమే లక్ష్యం. కాంగ్రెస్ కావచ్చు..బిజెపి కావచ్చు..తాయిలాలు ప్రకటించి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నాయి. ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయి. అధికారంలోకి రాగానే తమ స్వలాభమే తప్ప ప్రజల మేలుకోరి పనిచేయడం లేదు. కేంద్రంలో పదేళ్లు దాటినా బిజెపిలో మార్పురావడం లేదు. 2 కోట్ల ఉద్యోగాల హామీ గాలిలో, ఢిల్లీ కాలుష్యంలో కొట్టుకు పోయింది. కేవలం పన్నులు బాదడం తప్ప దానికి మరోటి తెలియడంలేదు. జార్ఖండ్,మహారాష్ట్రల్లో మాత్రం కాంగ్రెస్, బిజెపిలు అధికారం కోసం నానాగడ్డీ కరుస్తున్నాయి. జార్ఖండ్ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఇండియా కూటమి తన మేనిఫెస్టో విడుదల చేసింది. కూటమి పార్టీలైన జార్ఖండ్ ముక్తిమోర్చా (జెఎంఎం), కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఎం ఉమ్మడిగా ఏడుగ్యారంటీలతో ఈ మేనిఫెస్టోను ప్రకటించాయి. పదిలక్షలమంది యువతకు ఉపాధి, పదిహేను లక్షల రూపాయలవరకూ ఆరోగ్యబీమా, నాలుగువందల యాభైరూపాయలకే సిలండర్, మహిళలకు నెలకు రెండున్నరవేల రూపాయలు, ప్రతివ్యక్తికీ ఏడుకేజీల ఆహారధాన్యాలు, వరి కనీసమద్దతుధరను ఎనిమిది వందల రూపాయలు పెంచడం, వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేక కమిషన్, మైనారిటీల హక్కుల పరిరక్షణ ఇందులో ఉన్నాయి. ఈ హామీలన్నీ ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కొనసాగించివుంటే నమ్మకం ఉండేది. కానీ బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలకే దిక్కులేదు. ఆదివాసుల ఓట్లకోసం బీజేపీ ఎంతగా కష్టపడుతోంది. ఇటీవలి ఎన్నికల సభలో మోదీ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఇది తెలియచెబుతాయి. ప్రధానంగా బంగ్లాదేశీ అక్రమ వలసదారులు జార్ఖండ్ మూలమూలల్లోకి చొరబడ్డారని, వారికి దొంగసర్టిఫికేట్లు ఇచ్చి స్థిరపరచడం ద్వారా ఇండియా కూటమిలోని పార్టీలు అతిపెద్ద ఓటుబ్యాంకును తయారుచేసుకున్నాయని ఆరోపిస్తూ సెంటిమెంట్ ప్రయోగిస్తున్నారు. ఆ చొరబాటుదారులు గిరిజన ఆడబిడ్డలమీద అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, విద్యాసంస్థలకు మైనారిటీ గుర్తింపుతో ఆదివాసీ విద్యార్థులకు జెఎంఎం ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని బీజేపీ విమర్శలు చేస్తోంది. సంథాల్ పరగణాస్‌లో పెద్దసంఖ్యలో అక్రమ చొరబాటుదారులు స్థిరపడ్డారంటూ జార్ఖండ్ హైకోర్టులో ఒక పిల్ దాఖలు కావడం, దానిపై మీడియాలో విస్తృతంగా చర్చ జరుతూండటం ఎన్నికల్లో బిజెపి వాడుకుంటోంది.గత ఎన్నికల్లో బీజేపీ కంటే ఓ ఐదుసీట్లు ఎక్కువ తెచ్చుకున్న జెఎంఎం, కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రతీ చిన్న ఎన్నికనూ తీవ్రంగా తీసుకొనే బీజేపీ ఈ మారు జార్ఖండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తోంది. బీజేపీ ఇప్పటికే విడుదల చేసిన మేనిఫెస్టోలో, తాను అధికారంలోకి రాగానే 2.87లక్షల ప్రభుత్వోద్యోగాలను భర్తీచేస్తానని, నెలకు రెండువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇవ్వడంతోపాటు, మహిళలకు వివిధ పథకాలద్వారా దండిగానే ఆర్థిక సాయం ప్రకటించింది. పదేళ్ళక్రితం బీజేపీ ఆదివాసీయేతరులను, ప్రధానంగా ఓబీసీలను దగ్గరకు చేర్చుకొని జార్ఖండ్‌లో అధికారంలోకి రాగలిగింది. ఆ ఎన్నికల్లో మోదీ హవా ఉధృతంగా ఉన్నందువల్ల కూడా ఆ ఎత్తుగడ సులువుగా పనిచేసింది. కాని ఇప్పుడా పరిస్థితి లేదు. ఎందుకంటే బిజెపి పాలన ఎలావుందో గత పదేళ్లుగా ప్రజలు అనుభవిస్తున్నారు. అధికారంలోకి రావడం కోసం కర్ణాటక, తెలంగాణలో ఇష్టారీతిన ఇచ్చిన గ్యారెంటీలు, హామీలు, ప్రకటించిన పథకాలు అమలు చేయలేక, చేయలేమని ప్రజలకు చెప్పలేకపోతున్న తీరును ప్రజలు చూస్తున్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు ముందు ఈ రకమైన హామీలు గుప్పించినా ప్రజలు ఇరుపార్టీలను నమ్మేంతగా పరిస్థితులు లేవు. ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి ఏదోరకంగా ఆయా రాష్ట్రాల్లో అధికారం దక్కించుకునేందుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎత్తుగడలు వేస్తున్నాయి. చాంతాడంత లిస్టుతో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత హామీలు అమలు చేయలేక చతికిలపడడం అలవాటు చేసుకున్నారు. ఐదేళ్ల తరవాత మళ్లీ కొత్తగాహామీలు ఇవ్వడానికి వెనకాడడంలేదు. ఇప్పటికే అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీలు అమలుచేయలేని అసహాయతను బయటపెడుతున్నారు. దున్నపోతు మీద వాన పడినట్టు పట్టించుకోనట్టు నటించడం కూడా అలవాటు చేసుకున్నారు. మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించడం మాత్రంమానడంలేదు. బీజేపీ పరిస్థితి కూడా కాంగ్రెస్‌కు భిన్నంగా ఏమీ లేదు. ఉచితాల గురించి అభ్యంతరాలు వ్యక్తం చేసే మోదీ బృందం కూడా వాటి బాటే పట్టింది. ప్రతీ మహిళకు రూ.2,100 ఇస్తామని ఝార్ఖండ్‌లో చెప్పిన బీజేపీ, నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని చెప్పింది. మహారాష్ట్రలోనూ ఇదే అంశంపై బీజేపీ ఆధారపడ్డట్టు కన్పించింది. ముఖ్యమంత్రి లడ్కీ బచావ్ పేరుతో మహిళలకు ప్రతీ నెల రూ.1500 హామీ ఇచ్చి, ఇప్పటికే పాక్షికంగా అమలుచేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ హామీ మామూలే. ఉచితాలు, హామీల విషయంలో ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటములు కూడా తక్కువేం తినలేదు. ఒకడుగు ముందుకేసి మహారాష్ట్రలో ప్రతి మహిళకు నెలకు రూ.2 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ, కర్ణాటక అనుభవాలతో కాంగ్రెస్ హామీలకన్నా, అధికారమే మిన్న అన్న ధోరణిలో సాగుతోంది. గత హామీల అమలుకు దిక్కు లేకున్నా, కొత్త హా మీలు, పథకాలు ప్రకటిస్తే ప్రజలు ఓట్లేస్తారులే అన్న ధీమాలో కాంగ్రెస్, బీజేపీలు ఉన్నట్లుగా కనపడుతున్నది. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఏ విషయంలో విభేదాలున్నా ప్రజలకిచ్చే హామీల విషయంలో ఈ రెండు పార్టీల వ్యవహారశైలి ఒక్కటే అన్నట్టుగా ఉన్నది. ప్రజల నిజమైన అవసరాలపై వాటికి పట్టింపులేదు. ఇచ్చిన హామీలు తప్పనిసరిగా నెరవేర్చాలనే బాధ్యత లేదు. అధికారమే పరమావధి అన్నట్టుగా వీరి కార్యాచరణ ఉంది. అందుకే ప్రజలు ఎప్పటికప్పుడు చైతన్యం కావాలి. మిగతా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా లేదా తెలుసుకోవాలి. అలాగే ఉచిత హామీలను తిరస్కరించాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## అయ్యప్ప మాలధారులకు పండగ

### కఠిన నియమాలతో పూజలు

కార్తీకమాసంలో అయ్యప్ప భక్తులకు నిజమైన పండగ. ఎక్కడచూసిన మాలధారులు కనిపిస్తుంటారు. శబరిమల అయ్యప్పస్వామిని లక్షలాది మంది తమ ఇష్టమైన దైవంగా కొలుస్తారు. ఎంతో మంది దేవుళ్ల ఉన్నా..అయ్యప్పస్వామికి ఓ ప్రత్యేకత ఉంది. అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేయడం, 41 రోజుల పాటు దీక్ష చేపడ్డటం, ఉత్సవాలు నిర్వహించడం అన్నీ ప్రత్యేకమే. శబరిమల ఆలయం కేరళ రాష్ట్రంలోని పట్టనంతిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల మధ్య ఉంది. సముద్రమట్టానికి సుమారు 3వేల అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు, 18 కొండల మధ్య కేంద్రీకృతమై ఉంది. శబరిమలకు చేరేందుకు పంబానది నుంచి కాలినడక మార్గం తప్ప ఎలాంటి రవాణా సౌకర్యం లేదు. తిరుమల కొండలు ఎంత ప్రత్యేకమైనవో, ఇక్కడ అయ్యప్ప కొండలు కూడా అంతే ప్రత్యేకమైనవి. శబరిమలలో ఉండే 18 మెట్లు 1984 వరకు రాతి మెట్లపైనే భక్తులు వెళ్లి అయ్యప్పస్వామిని దర్శించుకునేవారు. అప్పట్లో భక్తులు అయ్యప్ప దీక్ష ఎన్నిసార్లు తీసుకుంటే అన్నిమెట్లకు కొబ్బరికాయలు కొంటే ఆచారం ఉండేది. ఈ ఆచారం వల్ల మెట్లపై ఉండే రాళ్లు చెడి పోవడంతో 1985 సంవత్సరం నుంచి పంచలోహంతో కప్పి మెట్లను తయారు చేయించారు. బంగారం, వెండి, రాగి, ఇనుము, తగరం వంటి వాటిని ఈ 18 మెట్లకు అమర్చారు. ఎంతో పరమ పవిత్రంగా భావించే ఈ మెట్లపై ఇతరులెవ్వరిని అనుమతించరు. ఈ మెట్లు ఎక్కాలంటే 41 రోజుల పాటు దీక్ష చేపట్టి, నియమ నిష్టలు, కఠిన నిబంధనలు పాటించి ఎక్కాల్సిందే.అయితే ఈ 18 మెట్లకు ప్రత్యేకత ఉంది. మొదట ఐదు మెట్లు పంచేంద్రియాలకు సంకేతం. ఆ తర్వాత 8 మెట్లు అష్టరాగాలకు సంకేతం. అనంతరం 3 మెట్లు సత్వం, తామసం, రాజషానికి సంకేతం. ఈ త్రిగుణాలు బద్ధకాన్ని విడిచిపెట్టాలని సూచిస్తాయి. చివరి రెండు మెట్లు విద్య, అవిద్యకు సంకేతం. విద్య అంటే జ్ఞానం పొందడానికి, అవిద్య అంటే అహంకారాన్ని వదిలిపెట్టడానికి సంకేతం. శబరిమలను దర్శించు కుంటే దోషాలు, కష్టాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. దీక్షను చేపట్టిన భక్తులు ఈ మెట్లను ఎక్కిన తర్వాత మొదటగా కనిపించేది ధ్వజస్తంభం. 200 ఏళ్ల క్రితం అయ్యప్పస్వామి గర్భాలయంపైన, ఆలయం చుట్టూ బంగారు రేకులతో కప్పించారు. ఆ బంగారు రేకులపై అయ్యప్పస్వామి జన్మ రహస్యాన్ని చెక్కారు.

### కఠిన శిక్షలతోనే దుండుగులకు చెక్

### ప్రజలు అప్రమత్తం కావడమే పరిష్కారం

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఒకటి తరవాత మరొకటి అన్నట్లుగా అఘాయిత్యాలు చోటు చేసుకుంటున్నాయి. మృగాళ్లు భయం లేకుండా విచ్చలవిడిగా తెగబడుతున్నారు. బహిరంగంగా ఉరితీసే వరకు ఇవి ఆగవన్న రీతిలో సాగుతున్నాయి. మహిళలపై నేరాలు ఇంతగా పెచ్చుమీరడానికి ఉన్మాదులు యథేచ్ఛగా చెలరేగి పోవడానికి ప్రధాన కారణం నేరం చేయకూడదన్న భయం లేకపోవడమే. సత్వర దర్యాప్తు, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు పడితేనే నేరాలు అదుపులోకి వస్తాయి. ఒక్కో ఘటన చూస్తుంటే మనం నాగరిక గురైంది. జూన్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వారానికే బాపట్ల జిల్లా చీరాల వద్ద పంట పొలాల్లో మహిళ మృతదేహాన్ని గుర్తించగా ఆమె సామూహిక అత్యాచారం, హత్యకు గురైందని గుర్తించారు. ఇవి తెలిసొచ్చిన అఘాయిత్యాల్లో కొన్ని మాత్రమే. బయటికి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయో తెలీదు. జూన్‌లో బాపట్ల జిల్లాలో మహిళ హత్యాచారానికి గురైతే ఇప్పటికీ కేసు అతీగతీ లేదు. అలాంటిదే ఇంకో ఘటన జరిగాక తీరిగ్గా ఇప్పుడు ప్రత్యేక కోర్టులని, హైకోర్టుకు లేఖ రాస్తామంటున్నారు ముఖ్యమంత్రి, హోం మంత్రి. ఆడపిల్లపై చేయి వేసిన వాడికి అదే చివరి రోజవతుందని సి.ఎం, హోం మంత్రి నాలుగు మాసాల్లో ఎన్నో సార్లు హూంకరించినా ఘోరాలు ఆగింది లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై, చిన్న పిల్లలపై నేరాలు

## ఆందోళనకరంగా అత్యాచారాలు, అఘాయిత్యాలు



సమాజంలోనే ఉన్నామా అన్న భయం కలుగుతోంది. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నా దారికి రావడంలేదు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి కఠనంగా శిక్షలు పడేలా చేస్తామని హోంమంత్రి అనిత హెచ్చరిస్తున్నారు. అలాగే డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఇద్దరిపై గ్యాంగ్ రేప్, మరో ఇద్దరిపై ఘోర దాడులు కలచివేస్తున్నాయి. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కడప జిల్లా బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై ఆమె స్నేహితుడే పెట్రోలు పోసి తగలబెట్టగా, 90 శాతం గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరికి ప్రాణాలు విడవడం అత్యంత బాధాకరం. తెనాలిలో నర్సు దాడికి గురై బ్రెయిన్ డెడ్ స్టేజిలో గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటీవలే నంద్యాల జిల్లాలో ఎనిమిదేళ్ల బాలిక అత్యాచారానికి, హత్యకు 74 జరిగాయన్నది ఒక లెక్క. ఆరుగురు హత్యకు గురికాగా, మరో ఐదుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలాగని ఈ ప్రభుత్వం వచ్చాకనే మృగాళ్లు పుట్టుకొచ్చారని కాదు. గత ప్రభుత్వంలోనూ మహిళలపై కిరాతకాలు జరిగాయి. దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్ అన్నా ఘోరాలు నిరాటంకంగా జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వం వల్లిస్తున్న ఫాస్ట్ ట్రాక్, స్పెషల్ కోర్టులు, నేరస్తులపై ఉక్కుపాదం వంటివి కూడా ఆ కోవలోనివే. అప్పుడూ ఇప్పుడూ మహిళలే సమిధలవుతున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని జనసేనాని ప్రకటించినా , తాను పాలనలోకొచ్చాక ఆ విషయాన్ని మర్చిపోయారని అనిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న దుర్మార్గాలపై మౌనం వహించడం ఎవరికీ మంచిది కాదు. స్త్రీలను బతకనివ్వని చెరబట్టే విపత్కర రోజులు దాపురించాయి.

# ఆర్చరీ లో సత్తా చాటిన సాయి ఆద్య, అధిత్





**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్ :** 68 వ తెలంగాణ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా నెల్లికురదు మండలం జరిగిన బాలికల అండర్ 14 ఆర్చరీ క్రీడలో, ఈగ సాయి ఆద్య తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆర్చరీ పోటీలో సాయి ఆద్య అగ్రస్థానంలో నిలిచి పసిడి పతకాన్ని సాధించింది. జిల్లా స్థాయిలో సత్తా చాటిన ఆద్య, రాష్ట్రస్థాయిలోని మెరిసింది. అలాగే రాష్ట్రస్థాయి బాలుర అండర్-14 విభాగం లో ఈగ సాయి అధిత్ ఐదవ స్థానంలో నిలిచాడు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి పసిడి పతకాన్ని గెలుచుకున్నాడు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ పరిధి విజయ విఘ్నేశ్వర దేవాలయంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఆలయంలో అన్నదానం నిర్వహించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిర్విరామంగా కొనసాగిస్తున్న సభ్యులకు ఆలయ కమిటీతోపాటు భక్తులు అభినందిస్తూ దీవించారు. కోరుకున్న కోరికలన్నీ నెరవేరాలని, అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి చెందాలని వినాయకుడి కృప వారిపై నిండుగా ఉండాలని, సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం తాటిపల్లి శంకర్ బాబు, కొదుమురి శ్రీనివాస్, అయిత ప్రకాశ్, అనూప్ ఖండేల్ వాల్, కేతేపల్లి అరుణ్ కిషోర్, నుకల ప్రవీణ్, సంకా శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, పసుమర్తి శ్రీనివాస్, నాగాజయరామ్, చిత్తలూరి రాము తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు కలిసికట్టుగా ఉద్యమించి హక్కులను సాధించుకోవాలి

**రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి**




**గండిపేట్(క్రైం మిర్రర్):** కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి అందరు కలిసికట్టుగా ఉద్యమించాలని రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బుద్వేల్‌లో మండల కార్యదర్శి టిఆనంద్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వనంపల్లి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందరు కలిసికట్టుగా ఉద్యమిస్తేనే తమ హక్కులను సాధించుకోగలమన్నారు. తామంతా మీ వెంట ఉంటామని సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం రాజేంద్రనగర్ డివిజన్ కౌన్సిల్ 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులుగా ఆర్.నర్సింహ్మా, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎం.నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షులుగా డి.రమేష్, వి.నిర్మల, కె.పాండు, ప్రధాన కార్యదర్శిగా జి.నవీన్‌కుమార్, సహాయ కార్యదర్శులు జి.శాంతమ్మ, జంగయ్య, తాయప్ప, కోశాధికారిగా కె.జంగయ్య, కౌన్సిల్ సభ్యులుగా నాగమ్మ, సురేఖ, అంజి, కె.యాదయ్య, ఎన్.రమాదేవి, జంగమ్మ, శ్రీను, కోఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు మహమ్మద్ ఖాజా, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లప్ప, జగదీష్, రాజు, కార్మికులు పాల్గొన్నారు.



## విద్యార్థులు విద్యతో పాటు సేవా కార్యక్రమాలో భాగం కావాలి

**ఎంజీఐటీ కళాశాల ప్రిన్సిపల్ జి.చంద్రమోహన్‌రెడ్డి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో భాగం కావాలని ఎంజీఐటీ కళాశాల ప్రిన్సిపల్ జి.చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మహాత్మ గాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నలజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ మూడవ రోజు మహరాజ్ పేట గ్రామంలో కొనసాగింది. ప్రధాన రహదారులను, గుడి, ప్రభుత్వ పాఠశాలలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి.చంద్రమోహన్‌రెడ్డి విద్యార్థులకు దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బాల్‌రెడ్డి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాల నిమిత్తం అభివృద్ధి పనులు చేపడుతున్నాం

**నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి**



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి తెలిపారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ చుట్టూ ప్రహారీ గోడను నిర్మించడం జరిగిందన్నారు. ఈ పనులను బుధవారం అధికారులు, నాయకులతో కలిసి పర్యవేక్షించామన్నారు. పనులను నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్ మాధవరెడ్డికి సూచించారు. ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందించేలా వాటర్ లైన్‌మెన్ సన్నీ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ వెంకటేష్, పారిశుధ్య కార్మికులు వసంత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.






## అధికారుల నిర్లక్షానికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి.**

**గుంతలు పడ్డ రోడ్లు... నిద్ర మత్తులో అధికారులు....**

**గండిపేట్(క్రైం మిర్రర్):** అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు పడుతున్న అవస్తలు అంతా ఇంతా కాకుండాపోతున్నాయి. గుంతలు పడ్డ రోడ్లుతో ప్రజలు ప్రమాదాలబారినపడి ఆసుపత్రుల చుట్టు తిరుగుతుంటే అధికారులు నిత్ర మత్తులో తూలుతున్నారని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై బుధవారం నాయకులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాటేదాన్ నుండి రామ్ చరణ్ ఆయిల్ మిల్ , మధుబన్ , శ్రీరామ్ కాలనీ పోయే ప్రధాన రహదారి గత ఐదు , ఆరు నెలల నుండి వర్షాలకు రోడ్లు పూర్తిగా గుంతలు పడ్డాయి ఆ యొక్క రహదారిలో పోవాలంటేనే వణుకు పుడుతుంది. రామ్ చరణ్ ఆయిల్ మిల్ మరియు రవి ఫుడ్ కంపెనీ దాటిన తర్వాత మధుబన్ కాలనీ పోయే మూలమలుపు దగ్గర మోకాళ్ళ లోతు గుంతలు పడ్డాయి బైకులు కార్లు ఆటోలు ఆ యొక్క రహదారిలో వెళ్లాలంటనే భయపడుతున్నారు. కార్లు ఆటోలు పూర్తిగా బాడీ క్రింది భాగంలో తగులుతున్నాయి గేర్ బాక్సులు విరుగుతున్నాయి. నైట్ పూట బైకుల మీద వచ్చి కింద పడి ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే , కార్పొరేటర్ గాని చూసి చూడనట్లు చూసి వదిలేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు గుంతలు పడుతున్న దగ్గర వెంటనే రోడ్లు మరమ్మతులు చెయ్యాలన్నారు. మున్సిపల్ అధికారులు ఇంటి టాక్సీ ల మీద పెట్టినటువంటి దృష్టి ప్రజా సమస్యల మీద కూడా దృష్టి పెట్టి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మహ్మద్ కాజా, టీ.నిరంజన్, మల్లారెడ్డి , నరేష్ , హర్ష , కృష్ణ , ప్రభు , తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీలను ఆధునీకరిస్తున్నాం

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పూర్తి చేయాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ అన్నారు. 7వ వార్డులోని పిఅండ్‌టి కాలనీలోని బీ%-%బ్లాక్‌లో 31 లక్షలతో నిర్మిస్తున్న నూతన డ్రైనేజీ పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నామన్నారు. ప్రజలు డ్రైనేజీ పనులకు అధికారులకు సహకరించాలన్నారు. అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తు పనులను చేపట్టాలన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేకు ప్రజలంతా సహకరించాలి



**గండిపేట్(క్రైం మిర్రర్):** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం డోర్ స్టిక్కరింగ్ ప్రక్రియను చేపట్టారు. మేయర్ లతాప్రేమ్‌గౌడ్, కార్పొరేషన్ కమీషనర్ బి.శరతద్‌చంద్రలు 5,6వ వార్డులలో పర్యటించి పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు పూర్ణ, ఇమ్రాన్, సైదులు, అస్లాం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రక్షణ చట్టంపై పీసీఐ సిఫారసులను అమలుచేయాలి

**కేంద్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**

హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్) దేశంలో జర్నలిస్టుల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) చేసిన సిఫారసులను అమలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఐఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో మీడియా సిబ్బందిపై తప్పుడు కేసులు బనాయించడం, నిర్బంధాలు, బెదిరింపులకు గురి చేయడంపై ప్రెస్ కౌన్సిల్ సభ్యులు గుర్బీర్ సింగ్ రూపొందించిన నివేదికను పీసీఐ ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో జర్నలిస్టుల రక్షణ, భద్రత కోసం జాతీయ చట్టాన్ని ప్రకటించడం, ప్రెస్ కౌన్సిల్ యాక్ట్ ను సవరిస్తూ అధికారాలు ఇవ్వడం, ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియాతో వ్యవహరించే విధానంపై పోలీసులకు అవగాహన కల్పించడం, చట్టాన్ని అమలు చేసే సంస్థల ప్రవర్తనా నియమావళిని క్రోడీకరించాలని కేంద్రానికి పీసీఐ సిఫారసు చేసిందన్నారు. వీటిని ఆమోదిస్తూనే జర్నలిస్టుల రక్షణ విషయంలో ప్రెస్ కౌన్సిల్ మరింత చైతన్యంతో వ్యవహరించాలని సూచించారు. అవసరమైతే సుమోటోగా కేసులు నమోదు చేసి విచారించాలని కోరారు. ఇటీవల పీసీఐ తెలంగాణకు చెందిన కొన్ని జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించిందనీ, అది అసంబద్ధంగా ఉందని అన్నారు. ఎలాంటి దరఖాస్తులు స్వీకరించకుండా, రాష్ట్ర ప్రభుత్వ జీవో 239 ప్రకారం గుర్తింపు పొందిన సంఘాలకు కాకుండా ఇష్టానుసారంగా ప్రెస్ కౌన్సిల్ లో కేవలం ఒక యూనియన్ కే ప్రాతినిధ్యం ఇవ్వడం సరికాదని అన్నారు. ఈ అంశాన్ని పీసీఐ మరోసారి పరిశీలించి ఇతర సంఘాలకూ అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సైబర్ జాగరుగత దివస్ కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 06 (క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో జిల్లా సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సైబర్ జాగురుకత దివస్ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అవగాహనా కార్యక్రమాన్ని చుంచుపల్లిలోని సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్,సింగరేణి ఎంప్లాయిస్ అసోసియేషన్, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు దాదాపు 100 మంది పాల్గొన్నట్లు జిల్లా సైబర్ క్రైమ్స్ కోఆర్డినేషన్ సెంటర్ ఇన్స్పెక్టర్ జితేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త విధానాలతో అమాయకుల ఖాతాల నుండి నగదును ఏ విధంగా కాజేస్తున్నారో వివరించారు. డిజిటల్ అరెస్టులు, కస్టమర్ కేర్ మోసాలు, ఇన్సూరెన్స్ సంబంధిత మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, మోసపూరిత ఆన్లైన్ లింకులు, ఓటిపి ఫ్రాడ్స్ మరియు మొదలగు విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందని సీఐ తెలిపారు. అదేవిధంగా 1930 టోల్ ఫ్రీ నంబరు పనిచేయు విధానం, గోల్డెన్ అవర్ యొక్క ప్రాధాన్యత గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కువగా నమోదవుతున్న సైబర్ నేరాల గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించామన్నారు. సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే గ్రహించి సరైన సమయంలో



స్పందించగలిగితే సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ద్వారా అట్టి నేరస్తుల ఖాతాలను ఫ్రీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**గండిపేట్(క్రైం మిర్రర్):** గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 4వ తేదీన ఆరాంఘర్‌లోని పిల్లర్ నెంబర్ 313 వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహ పడి ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకోని పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడన్నారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించి ఎలాంటి వివరాలు తెలియలేదన్నారు. బాగా తాగిన స్థితిలో పడిపోయి ఫిట్స్ వచ్చి మృతి చెంది ఉంటారని భావిస్తున్నామన్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి ఉస్మానియా మార్చురీకి తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



**కోదాడ నవంబర్ 6(క్రైమ్ మిర్రర్):** జిల్లా మహాసభకు న్యాయవాదులు అధిక సంఖ్యలో తరలి రావాలి........ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణలో బార అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె. మూర్తి ఆధ్వర్యంలో సమావేశానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సమావేశంలో నూతనంగా వచ్చిన చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించడంతోపాటు న్యాయవాద వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ బాధ్యులు బొమ్మగాని శ్రీనివాస్, కోదాడ బాధ్యులు గట్ల నరసింహారావు,మురళి, రమేష్, రాజారామ్, శ్రీధర్ పాలేటి నాగేశ్వరరావు అబ్దుల్ రహీం ఈదుల కృష్ణయ్య రంజాన్ పాషా చలం, మంద వెంకటేశ్వర్లు,రంగారావు,సీతారామరాజు, మల్లికార్జున్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు......

## మహిళపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



**కోదాడ (నవంబర్ 6):** మహిళపై దాడి చేసిన వ్యక్తికి ఆర్ఎంపీలకు సంబంధం లేదు....... కోదాడ పట్టణంలో మహిళపై కత్తితో దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆర్ఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షుడు భూతం శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సంఘ కార్యాలయంలో ఆర్ఎంపి లతో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.నిన్న జరిగిన సంఘటనలో మహిళపై ఆర్ఎంపి వైద్యుడు దాడి చేశాడనే వార్తలు రావడం చాలా బాధాకరం అన్నారు. అతను అసలు ఆర్ఎంపీ వైద్యుడే కాదని తమ సంఘానికి అతనికి ఎటువంటి సంబంధం లేదన్నారు.అతనిపై ఎటువంటి చర్యలు తీసుకున్న తాము స్వాగతిస్తామన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించే తమపై దాడి చేసిన వ్యక్తి ఆర్ఎంపి వైద్యుడు అంటూ వస్తున్న వార్తలను ఖండించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఖాజా, కార్యదర్శి కాసాని సత్యం గౌడ్,కోశాధికారి పాలడుగు నాగరాజు,కందుల శ్రీకాంత్,శ్రీనివాస్,చారి,నాని, అంజిరెడ్డి,సైదా ఖాన్, జానీ, సైదులు,కొండల్,వెంకటేశ్వర్లు, రంగా,నివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు............

# ఆర్డీఓ కార్యాలయం ఎదుట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఆందోళన

**కోదాడ నవంబర్ 6 (క్రైమ్ మిర్రర్) :** కోదాడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట తమకు ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు పట్టాలు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వాలని నిరసన వ్యక్తం చేశారు. మౌలిక వసతులు కల్పించి ఇండ్లకు పట్టాలు మంజూరు చేసి సొంతింటి కల నిజం చేయాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట డిఏఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా 20వ వార్డు కౌన్సిలర్ బెజవాడ శిరీష శ్రావణ్ ఆందోళనలో పాల్గొని మాట్లాడుతూ.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 560 మంది లబ్ధిదారులకు కల్పించిన ఇండ్ల కు పట్టాలు కల్పించాలని. మౌలిక వసతులు కల్పించి వారికి సొంతింటి కల నిజమయ్యే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోని పేదలకు ఇండ్ల పట్టాలు అందిస్తారనుకుంటే అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే కిరాయిలు కట్టుకోలేక అప్పులపాలై జీవనం గడుపుతున్న ఈ పేద ప్రజలను గుర్తించి దీనిపై తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.






## వివాహిత పై ఆర్ఎంపీ హత్యాయత్నం

**కోదాడ నవంబర్ 06(క్రైమ్ మిర్రర్):** వివాహితపై ఆర్ఎంపి లైంగికంగా లొంగక పోవడంతో హత్యాయత్నం చేసిన ఘటన కోదాడ పట్టణంలో చోటు చేసుకున్నది. బుధవారం కోదాడ సీఐ రాము పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోదాడ కి చెందిన శివగామి రేణుక వైద్య పరీక్షలు నిమిత్తం పట్టణంలోని నయా నగర్ లో ఉంటున్న కొండపల్లి బాబు వద్దకు రావడం జరిగినది. ఇదే అదనుగ భావించిన ఆర్.ఎం.పి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయమై రేణుక భర్త ఆర్ఎంపీని అనేకసార్లు ప్రవర్తన మార్చుకోమని హెచ్చరించిన రేణుక ఒంటరిగా ఉన్న సమయంలో ఆర్.ఎం.పి బాబు లైంగికంగా అనుభవించడానికి ప్రయత్నం చేయగా ఆమె తిరస్కరించడంతో తన వద్ద తెచ్చుకున్న కత్తితో ఆమెను గొంతు కోసి చంపడానికి ప్రయత్నం చేశాడు. అక్కడే ఉన్న రేణుక భర్త సతీష్ అడ్డుకోగా అక్కడ నుంచి పారిపోయాడు. బాధితురాలు రేణుకను చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రి నుండి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. రేణుక భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు కొండపల్లి బాబుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## హైదర్‌గూడ శ్రీశ్రీశ్రీ పొమ్మ దేవాలయ పునర్నిర్మాణ పూజలు ప్రారంభం

బ్యాండు చప్పుళ్ల మధ్య అమ్మవారి విగ్రహ ఊరేగింపు.

భక్తిశ్రద్ధలతో కొనసాగిన పూజలు.





గండిపేట్(క్రైం మిర్రర్): వేధపండితుల మంత్రోచరణల మధ్య అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని శ్రీ పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ పూజలు బుధవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు భారీ ఏర్పాటు చేశారు. దేవాలయంలో హెూమాన్ని నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. హైదర్‌గూడ పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం సందర్భంగా హైదర్‌గూడలో పండుగ వాతావరణం నెలకొంది. కోరిన కోరికలు తీర్చే చారిత్రాత్మకమైన పోచమ్మ దేవాలయాన్ని అధునాతన పద్ధతిలో అభివృద్ధి పరచనున్నామని దేవాలయ కమిటి సభ్యులు వెల్లడించారు. దాతల నుంచి విరాళాలను సేకరిస్తున్నామని దేవాలయ నిర్మాణానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ పూజల్లో సోమారం రాజ్‌కుమార్, సోమారం రవీందర్, వనం నర్సింహ్మా, బాలసుబ్రహ్మణ్యం, కొలన్ సుభాష్‌రెడ్డి, బాలమురళీకృష్ణ, శ్రీకాంత్, సోమవారం శ్రీనివాస్, ప్రణవ భక్త సమాజం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాడ్గుల మండలంలో కొంత మంది రేషన్ డీలర్ల ఇష్టారాజ్యం





**మాడ్గుల నవంబర్ 06 (క్రైమ్ మిర్రర్):** మండలంలోని కొన్ని గ్రామాలలో రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడుతున్నట్లు గత కొన్ని నెలల నుండి మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రతి నెల రేషన్ బియ్యం లబ్ధిదారులకు అందజేసే సమయంలో కొన్ని గ్రామాల రేషన్ డీలర్లు వినియోగదారుల వేలిముద్రలు వేయించుకొని కిలోకు 15 నుండి 16 రూపాయల వరకు చెల్లించి ఆ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు 25 నుంచి 30 రూపాయల వరకు సదర్ డీలరే అమ్ముతున్నట్టు మండలంలో గత కొన్ని నెలల నుండి జోరుగా ప్రచారం సాగుతున్నట్టు సమాచారం. అందుకు ఉదాహరణగా నాగిళ్ళ రేషన్ షాప్ నెంబర్ 1594022 గల డీలర్ ఈ నెల 5న నాగిళ్ళ గ్రామ రేషన్ డీలర్ నల్గొండ జిల్లాలోని ఓ గ్రామంలో బయోమెట్రిక్ మిషన్ లో జరిగిన ట్రాన్సాక్షన్ స్టేట్మెంట్లు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో పలువురు మండల ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.రేషన్ డీలర్లను పర్యవేక్షించే నాథుడే కరువయ్యాడని మండల ప్రజలు గత కొన్ని నెలల నుండి సంబంధిత అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు.ఈ విషయంపై సివిల్ సప్లై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి అక్రమాలకు పాల్పడిన డీలర్ పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అక్రమాలకు పాల్పడిన డీలర్ పై సంబంధిత అధికారులు చర్య తీసుకుంటారా లోలోపల ముడుపులు అందుకొని చేతులు దులుపుకుంటారా మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

## విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఏకాగ్రత, క్రమ శిక్షణ ఎంతో ముఖ్యం- శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఏకాగ్రత, క్రమ శిక్షణ ఎంతో ముఖ్యమని శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ అన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శివరాంపల్లి పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు చేయూతనిచ్చి కిట్‌ను ప్రధానం చేశారు. విద్యార్థులు సభ అన్సరీ, సాబెణిలు ఈ నెనల 7వ తేదీన భువనగిరిలో జరిగే కబడ్డీ పోటీలకు హజరు కావాల్సి ఉండగా విద్యార్థులు పోటీలలో పాల్గొనడానికి కావాల్సిన కబడ్డీ బూట్లు, ట్రాక్ షూట్, నీ క్యాప్స్, స్పోర్ట్స్ కిట్‌లను కొనుగోలు చేయడానికి ఆర్థిక స్థితి లేకపోవడంఓ ఉపాధ్యాయులు ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కిట్‌ను అందించి ఉత్తమ ప్రతిభకనబరిచి సత్తాచాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిడిలు గాంగ్యనాయక్, జ్యోతి, దాతలు జే.కవిత, మహేశ్వరి, వసుంధర, నాగమణి, సులక్షణ, ఉప్యాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యక్ష అభ్యర్థి వాన్స్ తెలుగు సంతతి అల్లుడు

## ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస



భార్య ఉష తెలుగు సంతతి మహిళ

ఉషా చిలుకూరికి విశాఖ వాసులతో బంధుత్వం

**విశాఖపట్టణం, (క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. ఇక రిపబ్లికన్ పార్టీ తమ ఉపాధ్యక్షునిగా జేడీ వాన్స్‌ను ప్రకటించిన విషయం విదితమే. తాజాగా విజయోత్సవ ప్రసంగంలో ట్రంప్ ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు కూడా. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలుగింటి అల్లుడు. ఆయన భార్య ఉష తెలుగు సంతతికి చెందినవారు. ఉషా చిలుకూరి విశాఖపట్నం వాసులకు బంధువు అవుతారు. నిరుటి వరకు విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా పని చేసిన శాంతమ్మ మనుమరాలు ఉషా చిలుకూరి. దీనితో ఆంధ్ర అల్లుడు అమెరికా ఉపాధ్యక్షుడు కానున్నారు. 90 ఏళ్ల వయస్సులోను విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస అవుతారు. తెలుగు ప్రొఫెసర్‌గా పని చేసిన శాంతమ్మ భర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి కొన్ని సంవత్సరాల క్రితం కాలం చేశారు. సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరుడు రామశాస్త్రి కుమారుడైన రాధాకృష్ణ కుమార్తే ఉషా చిలుకూరి. ఉష తల్లిదండ్రులు ఎప్పుడో అమెరికాలో స్థిరపడ్డారని, ఆమె అక్కడే పుట్టి పెరిగిన నేపథ్యంలో అంతగా పరిచయం లేదని శాంతమ్మ తెలిపారు. వాన్స్ అభ్యర్థిత్వం, తమ బంధుత్వం గురించి తెలిసిన తరువాత పలువురు ఫోన్ చేసి అభినందించినట్లు శాంతమ్మ చెప్పారు. అమెరికా ఉపాధ్యక్షునిగా జేడీ వాన్స్ ఎన్నికైన నేపథ్యంలో ఆయన భార్య ఉషా చిలుకూరి పేరు ఇప్పుడు ఒక్కసారిగా మళ్లీ మార్మోగిపోతోంది.

# ఎన్నికల్లో ఇండియన్ అమెరికన్ల జోరు

## ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నిక

**వాషింగ్టన్, (క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాల్లో ఇండియన్ అమెరికన్లు జోరు చూపించారు. ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నికయ్యారు. గతంలో ఆ సంఖ్య ఐదుగాఉండేది. శ్రీ తానేదార్, రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, డాక్టర్ అమిబెరా, ప్రమిలా జయపాల్ మరోసారి విజయం దక్కించుకున్నారు. వారితో పాటు న్యాయవాది అయిన సుహాస్ సుబ్రహ్మణ్యం వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డెమోక్రటిక్ పార్టీ తరఫున గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి మైక్ క్లాన్సీపై విజయం సాధించారు. ఈ సరికొత్త విజయంతో సమోసా కాకస్ అంటే ప్రతినిధుల సభ, సెనెట్‌కు ప్రాతినిధ్యం వహించే ఇండియన్ అమెరికన్ల గ్రూప్‌లో సభ్యుల సంఖ్య ఆరుకు చేరింది. కాలిఫోర్నియాలోని 6వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డాక్టర్ అమిబెరా మరోసారి బరిలో నిలిచి, ఏడోసారి విజయం సాధించారు. 59 ఏళ్ల అమి 2013 నుంచి ఈ స్థానంలో విజయం సాధిస్తున్నారు. ఇక భారత సంతతికి చెందిన మరో నేత రాజా కృష్ణమూర్తి హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో విజయం సాధించారు. ఇల్లినోయి 8వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ఆయన డెమోక్రటిక్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన ప్రత్యర్థి మార్క్ రిక్‌ను ఓడించారు. 2016లో తొలిసారి ఆయన అక్కడినుంచి ప్రతినిధుల సభకు వెళ్లారు. వాషింగ్టన్ రాష్ట్రంలోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ప్రమిలా జయపాల్ గెలుపొందారు. 2017 నుంచి ఆమె ఈ స్థానాన్ని నిలబెట్టుకొంటూ వస్తున్నారు. 59 ఏళ్ల ఆమె డెమోక్రటిక్ పార్టీలో శక్తిమంతమైన నేతగా ఇప్పటికే ఎదిగారు. కాలిఫోర్నియాలోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి రో ఖన్నా పోటీలో నిలిచారు. 2016 నుంచి కొనసాగుతోన్న ఆయన విజయాల పరంపర ఈసారి కొనసాగింది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అనితా చెన్‌పై విజయం సాధించారు. మిషిగన్‌లోని 13వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా శ్రీ తానేదార్ పోటీ పడ్డారు. ఆయనకు ఇది వరుసగా రెండో విజయం. ఇల్లినోయి, కాలిఫోర్నియా, మిషిగన్ మూడూ డెమోక్రాట్లకు పట్టున్న రాష్ట్రాలే. అరిజోనా స్టేట్ అసెంబ్లీలో వరుసగా 2018, 20, 22ల్లో విజయం సాధించిన డాక్టర్ అమిష్ షా ఈసారి ప్రతినిధుల సభ బరిలోకి దిగారు. అరిజోనా తొలి కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి స్వల్ప ఆధిక్యంలో ఉన్నారు.

# వాట్సాప్‌లో మరో సౌకర్యం

## రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఆప్షన్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** వాట్సాప్ యూజర్ల భద్రతను దృష్టిలోఉంచుకొని ఎప్పటికప్పుడు వారికి మెరుగైన ఫీచర్లు అందించడం జరుగుతోంది. అలాగే భద్రత పరంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకొస్తూనే ఉంది. స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు పలు సదుపాయాల్ని తీసుకొచ్చిన ఎ÷-లాట్‌ఫామ్ తాజాగా ఇమేజ్‌ల మూలాలను గుర్తించే పనిలో పడింది. దీనికోసం రివర్స్ ఇమేజ్ సెర్చ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. వాట్సప్‌లోని చిత్రాల కోసం మెసేజింగ్ యాప్ ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీని సాయంతో వాట్సప్‌లోనే నేరుగా ఇమేజ్ గురించి సెర్చ్ చేయొచ్చు. ప్లాట్‌ఫామ్‌లో నేరుగా ఈ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ఇతర యాప్ లేదా బ్రౌజర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వాట్సప్ ద్వారా షేర్ చేసే కంటెంట్‌కు పారదర్శకతను మెరుగుపరచడమే ఈ ఫీచర్ లక్ష్యం. వాట్సప్ చాట్‌లో ఇమేజ్‌ని ఓపెన్ చేయగానే పైన కుడివైపున త్రీ డాట్స్ మెనూ కనిపిస్తుంది.

# జగన్ సపోర్టుగా విజయమ్మ వీడియో రిలీజ్



## విభేదాలు ఉంటే కొడుకు కాకుండా పోతాడా..?

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** వైఎస్ విజయమ్మ తన కుమారుడు, వైఎస్ జగన్‌ను సమర్థిస్తూ ఈసారి ఏకంగా వీడియోనే రిలీజ్ చేశారు. ఏపీలో రాజకీయాలు వ్యక్తిగత విమర్శల నుంచి కుటుంబ వ్యవహారాలను బయటపెట్టి వారి వ్యక్తిగత హననం చేసే వరకు వచ్చాయని వైఎస్ విజయమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్, షర్మిల మధ్య ఉన్న ఆస్తి విభేదాలను అడ్డుపెట్టుకుని కొందరు తమ క్యారెక్టర్‌ను దిగజార్చాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎవరి కుటుంబంలోనైనా భిన్నాభిప్రాయాలు సహజమేనని అన్నారు. కానీ వాటిని అడ్డుపెట్టుకుని ఇలాంటి దుష్ప్రచారం చేయడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం తమను అడ్డుపెట్టుకుని ఇంత నీచానికి దిగజారుతారా అని మండిపడ్డారు. ఏదైనా విబేధాలు వస్తే తల్లికి కొడుకు కాకుండా పోతాడా? అన్నకు చెల్లి కాకుండా పోతుందా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. ఎప్పుడో జరిగిన కారు ప్రమాదాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సరికాదని హితవు పలికారు. రాజకీయాల్లో ఇంతటి దిగజారుడుతనాన్ని చూస్తుంటే అసహ్యం వేస్తుందని తెలిపారు. ఇకపై తమ పరువుకు సంబంధించిన విషయాలపై తప్పుడు ప్రచారం చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. రాజకీయంగా పోరాడాలంటే జగన్‌తో డైరెక్ట్‌గా పోరాడాలని అన్నారు.

# జార్ఖండ్‌లో ఉత్కంఠంగా ఎన్నికలు


## పోటాపోటీగా బిజెపి,కాంగ్రెస్ ప్రచారం

**రాంచీ,(క్రైమ్ మిర్రర్):** జార్ఖండ్‌లో ఉన్నవి 81 సీట్లే. అక్కడ రెండువిడతల్లో ఈనెల 13, 20 తేదీల్లో పోలింగ్ జరపాలని ఎన్నికల సంఘం నిర్ణయించుకుంది. దీంతో ప్రచారహోరు సాగుతోంది. ఆదివాసులను విస్మరించినందునే అధికారాన్ని చేజార్చుకున్నానని బీజేపీ నమ్ముతున్నందున ఈ మారు వారి ఓట్లను సైతం అధికంగా కొల్లగొట్టేందుకు విశేషమైన ప్రయత్నం చేస్తోంది. జార్ఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి (యూసిసి)ని అమలుచేస్తానని ప్రకటించిన ఆ పార్టీ దానినుంచి ఆదివాసులను మాత్రం మినహాయించింది. ఇందుకు పూర్తిభిన్నంగా జెఎంఎం ఆదివాసులకు 1932 నాటి ఖతియాన్ విధానం ఆధారంగా సర్నామత నియమావళి ని అమలుచేసి ఒక ప్రత్యేక ఆదివాసీ మత గుర్తింపునకు హామీ పడుతోంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఐదు ఎస్టీ రిజర్వుడు సీట్లనూ ఇండియా బ్లాక్ గెలుచుకున్న విషయం తెలిసిందే. జెఎంఎం-కాంగ్రెస్ కూటమి ఏలుబడిలో అన్ని రకాలుగా అన్యాయమైపోయిన ఆదివాసుల ప్రయోజనాలను పరిరక్షించేది తానేనని బీజేపీ చెబుతోంది. ఇక భూకుంభకోణంలో హేమంత్ సొరేన్ అరెస్టు, సుప్రీంచొరవతో విడుదల కావడం, హేమంత్ భార్య కల్పనా సొరేన్ తెరమీదకు రావడం ఇత్యాది పరిణామాలు నిజానికి జెఎంఎంకు కొత్తశక్తిని ఇచ్చాయి.

# అమెరికాతో కలసి పనిచేస్తూనే ఉంటాం

## ట్రంప్ విజయంపై చైనా స్పందన

## పెద్దగా స్పందించని రష్యా



**న్యూయార్క్,(క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్ష ఎన్నికలఫలితాలపై చైనా, రష్యాలు స్పందించాయి. అమెరికా ప్రజల ఎంపికను గౌరవిస్తామని చైనా వెల్లడించింది. అమెరికాతో శాంతియుత సంబంధాలు కొనసాగించడంపై ఆశాభావం వ్యక్తం చేసింది. పరస్పర గౌరవం, సహకార సూత్రాల ఆధారంగా చైనా-అమెరికా సంబంధాలను కొనసాగించే విధానాన్ని కొనసాగిస్తామని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు. అయితే, డొనాల్డ్ ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించకుండానే అమెరికా ఎన్నికల ఫలితాలపై స్పందించారు. ట్రంప్ విజయంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించ నప్పటికీ.. క్రెమ్లిన్ అధికారులు వీటిపై స్పందించారు. డొనాల్డ్ ట్రంప్‌నకు పుతిన్ ధన్యవాదాలు తెలపడంపై తమకు సమాచారం లేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. అయితే, అమెరికాను రష్యా విరోధిగా చూస్తుందన్నారు. తమ దేశంపై జరుగుతోన్న యుద్ధంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న దేశం గురించి మాట్లాడుతున్నామని అన్నారు. ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు పుతిన్ శుభాకాంక్షలు చెప్పకపోవడం వల్ల సంబంధాలు దెబ్బతింటాయని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. రష్యా-అమెరికా సంబంధాలు ఇప్పటికే చరిత్రలోనే అత్యంత క్షీణ దశలో ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులను మార్చడం అమెరికా నూతన నాయకత్వంలోనే ఉందన్నారు. యుద్ధాలకు ముగింపు పలుకుతామంటూ ప్రచారంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. ఎన్నికల్లో గెలుపొంది ఓవల్ ఆఫీస్‌లోకి ప్రవేశించిన తర్వాత ఒక్కోసారి ఆ వ్యాఖ్యలు మారే అవకాశం ఉందన్నారు. అమెరికా నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్న డొనాల్డ్ ట్రంప్‌తో కలిసి అభివృద్ధి కోసం పని చేయడానికి ఎదురుచూస్తున్నాం. స్వేచ్ఛా విలువలు, ప్రజాస్వామ్యం, సంస్థల రక్షణలో బ్రిటన్- అమెరికా కలిసి ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాం అని కీర్ స్టార్మర్ పేరకొన్నారు.

# ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఓకే

అమరావతి,నవంబర్6(ఆర్ఎన్ఎ): ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఏపీ జీఎస్టీ 2024 చట్ట సవరణ, 2014 - 18 మధ్య నీరు, చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. మంత్రివర్గంతీసుకున్ననిర్ణయాలను మంత్రికొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ - 1982 చట్టం ఉపసంహరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భూకబ్జాదారులపై కేసులు పెట్టడానికి నిబంధనలు అడ్డంకిగా ఉండడంతో రెవెన్యూ శాఖ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో త్వరలో జరిగే శాసనసభలో పాత చట్టం రద్దు, కొత్త చట్టం రూపకల్పన చేయనున్నారు.ఇందులో తీసుకున్న కీలక నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రూ.వెయ్యి కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఈ పాలసీ తీసుకొచ్చారు. డ్రోన్ రంగంలో 40 వేల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. డ్రోన్ రంగంలో పరిశోధన చేసే విద్యా సంస్థలకు రూ.20 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ఏపీ కేబినెట్ నిర్ణయించిందన్నారు. ప్రపంచ డ్రోన్ డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్, డ్రోన్ హబ్‌గా ఓర్వకల్లును అభివృద్ధి చేయబోతున్నట్లు వెల్లడించారు. 300 ఎకరాల్లో డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్అండ్‌డీ ఫెసిలిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. 25 వేల మందికి డ్రోన్ పైలట్లుగా శిక్షణ ఇస్తామన్నారు. 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ఎక్సైజ్ చట్ట సవరణ ముసాయిదాకు, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ లక్ష్యాల సాధనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. జ్యుడిషియల్ అధికారుల ఉద్యోగ విరమణ వయసు 61కి పెంచుతూ ఆమోదం దక్కింది. 2024 నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చేలా చట్ట సవరణ బిల్లుకు ఆమోదం ఇచ్చింది. అలాగే, ఏపీ రాజధాని ప్రాంత పరిధిని పునరుద్ధరిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వైసీపీ హయాంలో సీఆర్డీఏ పరిధిని కుదించి అమరావతి ప్రాంతానికి పరిమితం చేయగా.. దాన్ని పునరుద్ధరించింది. సీఆర్డీఏ పరిధిని 8,352 చదరపు కిలోమీటర్లకు పెంచుతూ ఆమోద ముద్ర వేసింది. సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1069.55 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, పల్నాడు జిల్లా 92 గ్రామాలు, బాపట్ల జిల్లా 62 గ్రామాలను తిరిగి సీఆర్డీఏ పరిధిలోకి వచ్చేలా కేబినెట్ నిర్ణయించింది. మొత్తం 11 మండలాల్లోని 154 గ్రామాలను తిరిగి సీఆర్డీఏ పరిధిలోకి తెచ్చింది. కుప్పం, పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కుప్పం డెవలప్‌మెంట్ అథారిటీ 4 మండలాలను, ఓ మున్సిపాలిటీని కవర్ చేస్తూ స్థాపించబడింది. ఎపి ఎక్సైజ్ సవరణ ఆర్డీనెన్స్ - 2024కు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. అలాగే, ఏపీ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. పీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ 1984 సవరణ - జ్యుడీషియల్ ఆఫీసర్ల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 61 ఏళ్లకు పెంచేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## ఏటీపీ ఫైనల్స్‌కు జొకోవిచ్ దూరం

బెల్‌గ్రేడ్(సెర్బియా): ప్రతిష్ఠాత్మక ఏటీపీ ఫైనల్స్ టోర్నీకి డిఫెండింగ్ చాంపియన్ నోవాక్ జొకోవిచ్ గాయం కారణంగా దూరమయ్యాడు. ఈ విషయాన్ని తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా మంగళవారం ప్రకటించాడు. 'ఏటీపీ టోర్నీలో ఆడేందుకు తొలుత ఆసక్తితో ఎదురుచూశాను. కానీ గాయంతో వారం రోజుల పాటు ఆటకు దూరమయ్యాను. నా ఆటను చూడాలనుకున్న అభిమానులకు క్షమాపణలు చెబుతున్నాను' అని రాసుకొచ్చాడు. ఈ ఏడాది ఆఖరి టోర్నీ అయిన ఏటీపీ ఫైనల్స్ టోర్నీ ట్యూరిన్(ఇటలీ) వేదికగా మొదలుకానుంది





## ఆమె ఆడ కాదు మగ!

అల్జీరియా : అల్జీరియా స్టార్ బాక్సర్ ఇమానె కెలిఫ్ మరోసారి వివాదాస్పదమైంది. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో పసిడి పతకంతో మెరిసిన కెలిఫ్ లింగ నిర్ధారణపై సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. లింగ నిర్ధారణపై మెడికల్ రిపోర్ట్‌లు సోషల్‌మీడియాలో లీక్ కావడంతో క్రీడా వర్గాలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. పారిస్‌లోని క్రెమ్లిన్ దవాఖాన నివేదిక ప్రకారం ఆమె శరీరంలో పురుష లక్షణాలైన ఎక్స్, వై క్రొమోజోమ్‌లు ఉన్నట్లు తేలింది. దీనికి తోడు ఎమ్ఆర్ఐ రిపోర్ట్‌లో చిన్నసైజ్‌లో పురుషాంగం ఉన్నట్లు బయటపడింది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. సోషల్‌మీడియాలో రిపోర్టులపై పలువురు ఇమానెపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. తన పవర్‌ఫుల్ పంచ్‌లతో ప్రత్యర్థులను చిత్తుచేసిన ఇమానె కెలిఫ్‌కు కొందరు మద్దతుగా నిలిస్తే.. మరికొందరు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.

## జెడ్డాలో ఐపీఎల్ మెగా వేలం

న్యూఢిల్లీ: ఐపీఎల్-2024 మెగావేలానికి వేదిక, తేదీలు ఖరారయ్యాయి. జెడ్డా(సౌదీ అరేబియా) వేదికగా ఈనెల 24, 25 తేదీల్లో జరిగే ఐపీఎలో వేలంలో మొత్తం 1574 మంది ప్లేయర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇందులో 1165 భారత క్రికెటర్లు ఉన్నారని బీసీసీఐ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. విభాగాల వారీగా చూస్తే..320 మంది క్యాప్‌డ్ ప్లేయర్లు, 1,224 అన్‌క్యాప్డ్ ప్లేయర్లు, అసోసియేట్ దేశాల నుంచి 30 మంది ప్లేయర్లు ఉన్నారు. మరోవైపు భారత్ నుంచి 48 మంది క్యాప్‌డ్ ప్లేయర్లు, 965 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు వేలంలోకి వస్తున్నారు. సోమవారం ఐపీఎల్ వేలంలో రిజిస్ట్రేషన్‌కు ఆఖరు కాగా, 409 మంది విదేశీ ప్లేయర్లు వేలంలో ఎంత ధర పలుకుతారన్నది ఆసక్తికరంగా మారింది. ఒక్కో ఫ్రాంచైజీ గరిష్టంగా 25 మందితో జట్టును ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందులో ఇప్పటికే ఎంపిక చేసుకున్న రిటైన్ ప్లేయర్లతో కలిపి. మొత్తంగా వేలంలో 204 స్థానాల కోసం ప్లేయర్లు పోటీపడనున్నారు. ఈసారి రాహుల్, అయ్యర్, పంత్ లాంటి స్టార్ క్రికెటర్లు వేలంలో తమ లక్‌ను పరీక్షించుకోనున్నారు. ఇదిలా ఉంటే భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్టు జరుగుతున్న సమయంలోనే ఈ వేలం జరుగనుంది.



# మిషన్ ఒలింపిక్స్

### 2036 విశ్వక్రీడల నిర్వహణ రేసులో భారత్
### ఐవోసీకి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేత
### అక్టోబర్ 1వ తేదీన పంపిన ఐవోఏ




**ప్రతిష్ఠాత్మక క్రీడా సంగ్రామం ఒలింపిక్స్ నిర్వహణకు భారత్ రేసులోకి వచ్చింది. సుదీర్ఘ చరిత్ర కల్గిన విశ్వక్రీడల ఆతిథ్యానికి సిద్ధంగా ఉన్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్ సమాఖ్య(ఐవోసీ)కు భారత ఒలింపిక్ సంఘం(ఐవోఏ)లేఖ ద్వారా పేర్కొంది. అక్టోబర్ 1వ తేదీనే ఐవోసీకి పంపినట్లు ఐవోఏ వర్గాలు పేర్కొన్నాయి. 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం భారత్ సహా సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ పోటీపడుతున్నాయి. ఆయా దేశాల ఆర్థిక, సామాజిక పరిస్థితులను అంచనా వేస్తూ నిర్వహణ హక్కులపై ఐవోసీ నిర్ణయం తీసుకోనుంది. 140 కోట్ల మందికి పైగా జనాభా కల్గిన భారత్‌కు ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు దక్కితే మన సుదీర్ఘ కల సాకారమైనట్లే.**

న్యూఢిల్లీ: ఒలింపిక్స్..ప్రపంచ దేశాలన్నీ ఒక్క చోట చేరి జరుపుకునే అతిపెద్ద క్రీడాపండుగ. సుదీర్ఘ కాలంగా క్రీడాభిమానులను అలరిస్తూ వస్తున్న ఒలింపిక్స్‌కు ఇప్పటి వరకు భారత్ ఆతిథ్యమివ్వలేకపోయింది. విశ్వక్రీడల్లో మన పతక ప్రదర్శన అంతంత మాత్రమైనప్పటికీ ఆతిథ్యంలోనూ మనకు ఇన్నేండ్లు నిరాశే ఎదురైంది. మన దేశంలో విశ్వక్రీడలను ప్రత్యక్షంగా వీక్షించాలన్న భారతీయుల కల సాకారమయ్యేందుకు కీలక అడుగు ముందుకు పడింది. విశ్వక్రీడల ఆతిథ్యానికి తాము సిద్ధంగా ఉన్నట్లు భారత ఒలింపిక్ సంఘం(ఐవోఏ) లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఐవోసీకి పంపించింది. ఇన్ని రోజులు ఒలింపిక్స్ నిర్వహణ కోసం ఐవోసీతో చర్చలు జరుపుతూ వచ్చిన ఐవోఏ తాజాగా ఫ్యూచర్ హోస్ట్ కమిషన్‌కు లేఖ పంపింది. అయితే అక్టోబర్ 1వ తేదీనే ఇది పంపినట్లు ఐవోఏ అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. దీనికి బలం చేకూరుస్తూ ఐవోఏ అధ్యక్షురాలు పీటీ ఉషా.. వీడియో ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఒలింపిక్స్ నిర్వహణ ద్వారా దేశంలో ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. విశ్వక్రీడల ఆతిథ్యం గురించి గతేడాది అహ్మదాబాద్‌లో జరిగిన ఐవోసీ సమావేశంలో తొలిసారి ప్రధాని నరేంద్రమోదీ ఆసక్తి కనబరిచారు. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన విజేతలను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్‌లో దేశంలో ఒలింపిక్స్ నిర్వహిస్తామని ప్రకటించారు. దీనికి మరింత బలం చేకూరుస్తూ ఐవోఏ తమ అంగీకారాన్ని లేఖ ద్వారా తెలిపింది. అయితే ఐవోసీకి ఎన్నికలు జరిగే వరకు దీనిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. దీనికి తోడు ఆతిథ్య హక్కుల కోసం భారత్ సహా సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ వంటి దేశాలు పోటీలో ఉన్నాయి. దీంతో వీటి నుంచి భారత్‌కు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశాలు బాగా కనిపిస్తున్నాయి.

బిడ్డింగ్ సుదీర్ఘ ప్రక్రియ: ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల బిడ్డింగ్ అనేది సుదీర్ఘ ప్రక్రియ. ఇందులో భాగంగా లెటర్ ఆఫ్ ఇంటెంట్ కింద భారత్ తొలి అడుగు వేసింది. ఇప్పటి దాకా అనధికారికంగా ఐవోసీతో చర్చలు జరిపిన ఐవోఏ తాజాగా ఆతిథ్య హోదాలో పోటీ పడనుంది. అయితే దీని వెనుక దాదాపు రెండేండ్ల పాటు ప్రక్రియ కొనసాగనుంది. ఆతిథ్యం కోసం పోటీపడే దేశంలో సామాజిక, ఆర్థిక పరిస్థితులను తొలుత అంచనా వేస్తారు. మానవ హక్కులపై కూడా అధ్యాయనం చేస్తారు. తదనంతరం ఈ ప్రక్రియ 'టార్గెటెడ్ డైలాగ్'కు చేరుకుంటుంది. ఆ తర్వాత ఆతిథ్య హక్కుల కోసం ప్రయత్నిస్తున్న దేశాలు నిర్దిష్టమైన రీతిలో బిడ్డింగ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఫ్యూచర్ హోస్ట్ కమిటీ అంచనా వేస్తుంది. ఆఖరికి ఐవోసీ సభ్యుల రహస్య ఓటింగ్ ప్రక్రియతో ఆతిథ్య దేశాన్ని ఎన్నుకుంటారు.

**అహ్మదాబాద్‌లో ఒలింపిక్స్!**

ఒకవేళ భారత్‌కు 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు దక్కితే అహ్మదాబాద్‌లో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశంలోని మిగతా నగరాలతో పోలిస్తే అహ్మదాబాద్ ముందువరుసలో ఉంది. భారత్ చివరిసారి 2010లో కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్యమివ్వగా%రా%ప్రస్తుత ఐవోసీ చీఫ్ థామస్ బాచ్ భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. పారిస్ ఒలింపిక్స్ సందర్భంగా ఐవోసీ ప్రతినిధులు, కీలకమైన ప్రతినిధులతో ఐవోఏ అధ్యక్షురాలు పీటీ ఉషా చర్చలు జరుపడం దీనికి మరింత బలం చేకూరుస్తున్నది. ఒకవేళ భారత్‌కు బిడ్డింగ్ లభిస్తే..సంప్రదాయక క్రీడలైన యోగా, ఖోఖో, కబడ్డీ లాంటి వాటిని ఒలింపిక్స్ చేర్చేందుకు ఆతిథ్య హోదాలో ఒత్తిడి చేసే అవకాశముంటుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన నివేదికను క్రీడా మంత్రి మన్సూఖ్ మాండవీయాకు ఐవోఏ అందించినట్లు తెలిసింది. మరోవైపు ఐవోఏలో ప్రస్తుతం పాలకవర్గ సభ్యుల మధ్య తీవ్రమైన విబేధాలు కొనసాగుతున్నాయి. చీఫ్ పీటీ ఉషా, ఎగ్జిక్యూటివ్ సభ్యుల మధ్య ఆధిపత్య పోరు స్పష్టంగా కనిపిస్తున్నది. సీఈవోగా రఘురామ్ అయ్యర్ నియామకాన్ని కౌన్సిల్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో వీటన్నింటికీ ముగింపు పలుకుతూ బిడ్డింగ్ ప్రక్రియలో ఐవోఏ ఏ మేరకు విజయవంతం అవుతుందనేది ఆసక్తికరంగా మారింది.

## ఫ్రాంచైజీ నుంచి భారీగా డబ్బులు.. కొత్త ఇల్లు కొన్న ఐపీఎల్ స్టార్

ఒకే ఓవర్లో ఐదు సిక్సర్లతో హీరో అయిన రింకూ సింగ్ ను కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ ధరకు అట్టిపెట్టుకున్న విషయం తెలిసిందే. మెరుపు ఇన్నింగ్స్‌లతో చెలరేగే రింకూను కోల్‌కతా రూ.13 కోట్లకు రీటైన్ చేసుకుంది. ఫ్రాంచైజీ నుంచి భారీ సొమ్ము రానుండడంతో ఈ లెఫ్ట్ హ్యాండర్ తన కొత్త ఇంటి కలను సాకారం చేసుకున్నాడు. ఈ సందర్భంగా సదరు గృహనిర్మాణ సంస్థ అధికారులు ఇంటి తాళాలను రింకూకు అందజేశారు. ఈ రోజుతో నా కలల ఇల్లు సొంతమైంది అంటూ రింకూ పోస్ట్ చేశాడు. ఉత్తరప్రదేశ్‌లోని గోల్డెన్ ఎస్టేట్‌లో ఉన్న ఓజోన్ సిటీలో రింకూ ఇల్లు కొన్నాడు. 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఇల్లుకోసం రింకూ భారీగానే ఖర్చు పెట్టాడట. అయితే.. ఎంతకు కొన్నాడనే విషయం మాత్రం తెలియలేదు. ప్రస్తుతం రింకూ కొనుగోలు చేసిన ఇంటి ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.




GHMC
hmda
Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు




**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతున్నాయి. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాలన్నీ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగానే ఉన్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. తాజా ట్రెండ్ ప్రకారం.. ట్రంప్ మెజారిటీ మార్క్ 270 ఓట్లను సాధించారు. దీంతో ట్రంప్‌నకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే సమయంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం డొనాల్డ్ ట్రంప్‌కు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. చరిత్రాత్మక విజయం పొందిన నా మిత్రుడికి హృదయపూర్వక అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. 'చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన నా మిత్రుడు డొనాల్డ్ ట్రంప్‌కు హృదయపూర్వక అభినందనలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు అనుగుణంగా.. భారత్, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మన సంబంధాలకు పునరుజ్జీవం కల్పించడానికి నేను ఎదురుచూస్తున్నాను. ప్రజల అభివృద్ధి, శ్రేయస్సు, ప్రపంచ శాంతి, సుస్థిరత్వం కోసం కలిసి పనిచేద్దాం' అంటూ రాసుకొచ్చారు. ఈ ట్వీట్‌కు గతంలో పలు వేదికల్లో ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోదీ పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. మరోవైపు ఎన్నికల ఫలితాలపై ట్రంప్ స్పందించారు. ఈ మేరకు ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. తన గెలుపు రాజకీయ విక్టరీ అని పేర్కొన్నారు. అసాధారణ, శక్తివంతమైన తీర్పును అమెరికా ప్రజలు అందించినట్లు ట్రంప్ తెలిపారు. తమ జీవితాల్లో ఇదో ముఖ్యమైన రోజు అని

# 10 ప్రధాన ఎజెండాలే లక్ష్యంగా కేబినెట్ భేటీ




**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 10 అంశాలు ప్రధాన ఎజెండాగా కేబినెట్ సమావేశం జరిగింది. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో కొనసాగుతున్న, పూర్తి అయిన పనులకు సంబంధించి 2014-15 నుంచి 2018-19 సంవత్సరాలకు బిల్లులు చెల్లింపులకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. ఏపీ లాండ్ గ్రాబింగ్ ప్రొబిషన్ ముసాయిదా బిల్ 2024 ను ఏపీ లాండ్ గ్రాబింగ్ ఆక్ట్ 1982 స్థానంలో తీసుకురావడానికి మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆక్ట్ 1984 ను సవరణ చేసి రిటైర్మెంట్ వయసును జ్యుడీషియల్ ఆఫీసర్‌లకు 60 నుండి 61 కి మార్పు చేస్తూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంది. ఇది 1.11.24 నుంచి అమలులోకి వచ్చింది. అలాగే ఏపీ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ సవరణ బిల్లుకు 2024 కు కేబినెట్‌లో ఆమోదం లభించింది. ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్ 2024, ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ ఆఫ్ ట్రేడ్ ఇన్ ఇండియన్ మేడ్ ఫారం లిక్కర్ ఆర్డినెన్స్ 2024లకు కూడా మంత్రివర్గం అంగీకారం తెలిపింది. కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీని కుప్పం హెడ్ క్వార్టర్‌గా నాలుగు మండలాలు ఒక మున్సిపాలిటీని కవర్ చేస్తూ ఏర్పాటు చేయడం ద్వారా సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ పేదరిక నిర్మూలనకు తీసుకునే చర్యలకు క్యాబినెట్‌లో ఆమోదం లభించింది. పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడ)ని పిఠాపురం హెడ్ క్వార్టర్‌గా ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తద్వారా పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1069.55 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం, పల్నాడు జిల్లాలోని 92 గ్రామాలు, ఆరు మండలాలు, బాపట్ల జిల్లాలోని ఐదు మండలాలు 62 గ్రామాలను తిరిగి సీఆర్డీఏ పరిధిలోకి 8352.69 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణాన్ని తిరిగి పునరుద్ధరిస్తూ క్యాబినెట్‌లో ఆమోదం తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం నుంచి పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లను నేరుగా కళాశాల బ్యాంక్ అకౌంట్లోకి పంపేలా మంత్రివర్గం ఆమోదించింది. ఈ విధానం వల్ల కోర్సు ముగిసిన వెంటనే విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు జారీ అవుతాయని మంత్రిమండలి భావిస్తోంది. 2024 జూన్ 24 నుంచి 2024 అక్టోబర్ 23 వరకు కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది.



### ఆర్టికల్ 370 పునరుద్ధరణపై
## చర్చలు జరపాలి
### అసెంబ్లీలో పెట్టిన తీర్మానాన్ని ఆమోదించిన సభ్యులు

**శ్రీనగర్, (క్రైమ్ మిర్రర్):** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 పునరుద్ధరణపై కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు. 2019 ఆగస్ట్ 5న జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అలాగే ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. కాగా, కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన ప్రత్యేక హోదాను పునరుద్ధరించే తీర్మానాన్ని జమ్మూకశ్మీర్ ఉప ముఖ్యమంత్రి సురీందర్ చౌదరి అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టారు. 'జమ్మూకశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృతి, హక్కులను కాపాడే ప్రత్యేక హోదా, రాజ్యాంగ హామీ ప్రాముఖ్యతను ఈ శాసనసభ పునరుద్ఘాటిస్తుంది. ఏకపక్ష తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేసింది. జాతీయ ఐక్యత, జమ్మూకశ్మీర్ ప్రజల ఆకాంక్షలు రెండింటినీ కాపాడాలి. ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోసం ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి' అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. మరోవైపు బీజేపీ ఎమ్మెల్యేలు, సభలో ప్రతిపక్ష నేత సునీల్ శర్మ ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు. 'దేశంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేవాలయం (పార్లమెంట్) ఈ చట్టాన్ని ఆమోదించింది' అని ఆయన అన్నారు. ఈ తీర్మానం ప్రతులను బీజేపీ సభ్యులు చించారు.

## బాలికను కారులో తీసుకెళ్లి మర్చిపోయిన జవాన్
### ఊపిరాడక బాలిక మృతి




**లక్నో, (క్రైమ్ మిర్రర్):** బాలికను కారులో తీసుకెళ్లిన ఆర్మీ వ్యక్తి అందులో మరిచిపోయాడు. కారు డోర్ లాక్ చేసి ఫ్రెండ్స్‌తో వెళ్లిపోయాడు. దీంతో ఊపిరాక ఆ చిన్నారి మరణించింది. ఆర్మీ అధికారి అయిన బాలిక తండ్రి ఫిర్యాదుతో ఆ ఆర్మీ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హర్యానాలోని జింద్ జిల్లా నిదానీ గ్రామానికి చెందిన సోంబీర్ పూనియా గత నాలుగేళ్లుగా మీరట్‌లోని ఆర్డినెన్స్ యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఫజల్‌పూర్‌లోని ఆర్మీ కాలనీలో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. మూడేళ్ల వర్తిక, మూడు నెలల భవి అతడి కుమార్తెలు. కాగా, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన లాన్స్ నాయక్ నరేష్ అదే ఆర్మీ క్వార్టర్స్‌లో నివసిస్తున్నాడు. సోంబీర్ కుటుంబానికి పరిచయం ఉన్న అతడు అక్టోబర్ 30న ఇంటి బయట ఆడుకుంటున్న వర్తికను చూశాడు. ఆ చిన్నారిని తన కారులో బయటకు తీసుకెళ్తానని సోంబీర్ భార్య రీతూకు చెప్పాడు. తొలుత నిరాకరించిన ఆమె ఆ తర్వాత అంగీకరించింది. మరోవైపు నరేష్ ఆ బాలికను తన కారులో తీసుకెళ్లాడు. కంకేర్‌ఖేడాలో రోహటా రోడ్డు వద్ద కారు ఆపాడు. పాపను కారులో మరిచి డోర్ లాక్ చేశాడు. ఫ్రెండ్స్‌ను కలిసి పార్టీలో బిజీ అయ్యాడు. ఆ తర్వాత డ్యూటీకి వెళ్లిపోయాడు. అయితే తమ పాప ఇంటికి చేరకపోవడంతో ఆర్మీ అధికారి సోంబీర్ కుటుంబం ఆందోళన చెందింది. నరేష్‌కు ఫోన్ చేయగా తాను డ్యూటీలో ఉన్నానని చెప్పాడు.



## కస్తూరిపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డిమాండ్

**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** తెలుగు ప్రజలను ఉద్దేశించి సినీ నటి కస్తూరి చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వేడి ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. రెండు కోట్ల మందికి పైగా తెలుగు ప్రజలను కించపరుస్తూ, అవమానించేలా మాట్లాడి, వారి మనోభావాలను దెబ్బతీసిన నటి కస్తూరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎంకే ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఎ.రాజాతో పాటు పలు తెలుగు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. అదేసమయంలో నటి కస్తూరిపై చెన్నై, మదురై పోలీస్ కమిషనరేట్ కార్యాలయాల్లో ఫిర్యాదులు కూడా చేశారు. ఇటీవల నగరంలో జరిగిన బీజేపీ రాష్ట్ర సీనియర్ నేతలు అర్జున్ సంపత్, గురుమూర్తి కలిసి సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న నటి కస్తూరి ప్రసంగిస్తూ రాజుల వద్ద అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు తెలుగు ప్రజలు వచ్చారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వీటిపై పెను దుమారం రేగడంతో ఆమె వివరణ కూడా ఇచ్చారు. అయినప్పటికీ.. నిరసనజ్వాల చల్లారలేదు. ఈ విషయంపై తమిళగ నాయుడు మహాజన సంఘం ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి శృతి రమేష్, బోస్, రామమోహన రావు పాసరై తరపున ప్రభు కలిసి మదురై పోలీస్ కమిషనర్ లోకనాథన్‌కు వినతి పత్రం సమర్పించి, కస్తూరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, సేలంలో దేశీయ తెలుంగార్ మైనార్టీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నాగ అరవిందన్ కూడా సినీ నటిపై చర్య తీసుకోవాలని చెన్నై పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు వెల్లడించారు. నగరానికి చెందిన సంఘ సేవకురాలు వీరలక్ష్మి కూడా చెన్నై పోలీస్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు. తెలుగు ప్రజల మనోభావాలను కించపరిచేలా మాట్లాడటమే కాకుండా ఎన్నో దశాబ్దాలుగా సోదరభావంతో మెలుగుతున్న తమిళ, తెలుగు ప్రజల మధ్య చిచ్చుపెట్టేలా నటి కస్తూరి వ్యాఖ్యలు చేశారన్నారు. రెండు భాషలకు చెందిన ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడినందుకు కస్తూరిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎంకే ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఎ.రాజా మాట్లాడుతూ.. నటి కస్తూరి కేవలం తెలుగు ప్రజలను మాత్రమే కాకుండా, మహిళలను కూడా కించపరిచేలా మాట్లాడారని, ఈ తరహా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అణగారిన వర్గాలకు చెందిన ప్రజలను నేరస్థులుగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్రావిడ పాలనలో ఆర్య ఆధిపత్యాన్ని సహించే ప్రసక్తే లేదని రాజా స్పష్టం చేశారు.

## అరుదైన వ్యాధి ఇంజెక్షన్ రూ.16 కోట్లు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారికి సరైన సమయంలో చికిత్స అందించి వైద్యులు ప్రాణం పోశారు. పశ్చిమ బెంగాల్ చెందిన దిన్ ముమహ్మద్ అనే చిన్నారి గత కొద్ది కాలంగా స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్నాడు. చిన్నారికి ఆరు నెలల వయస్సు ఉన్నప్పుడే అతని చేతులు, కాళ్లు కదపలేకపోవడం తన తల్లి గమనించింది. తల ఎత్తడం, కూర్చోవడం కూడా కష్టంగా మారింది. దీంతో తల్లిదండ్రులు వైద్యులకు చూపించగా.. 'స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ' వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. అరుదైన ఈ వ్యాధికి రెండేళ్లు నిండకుండా కొన్ని రకాల ఔషధాలు వాడితేనే చికిత్సకు వీలవుతుందని కోల్‌కతా వైద్యులు సూచించారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిన్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే, వారి వద్ద అంత డబ్బు లేకపోవడంతో.. దాతలు, ప్రభుత్వ సాయంతో తాజాగా బాలుడికి ఆ ఇంజక్షన్ ఇచ్చారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్లు కోల్‌కతా వైద్యులు తెలిపారు. ఎస్ఎంఏ.. స్పైనల్ మస్క్యులార్ ఆట్రోఫీ.. ఇదొక నరాల వ్యాధి. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన వ్యాధి. కండరాలు బలహీనంగా ఉండటం, శరీరంలోని ఏదో ఒక అవయవంలో కదలికలు లేకపోవడం దీని ప్రధాన లక్షణం. చికిత్స తీసుకోకుంటే అనారోగ్యం తీవ్రమై మంచానికే పరిమితమవ్వాల్సి ఉంటుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా దక్కవు. అయితే, ఈ వ్యాధికి చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది. ఎస్ఎంఎన్ అనే జన్యువు లోపం వల్ల వస్తుంది. సాధారణంగా పుట్టిన ప్రతి వ్యక్తికి ఎస్ఎంఎన్ అనే జన్యువు ద్వారానే ఎస్ఎంఎన్ ప్రొటీన్ ఉత్పత్తి జరుగుతుంది. ఈ ప్రొటీన్ వల్ల వెన్నెముకలో ఉండే 'ఆంటీరియర్ హార్న్' అనే నరాలకు సంబంధించిన కణాలు బలపడుతూ ఉంటాయి. అయితే, ఎస్ఎంఎన్ జన్యులోపం వల్ల సదరు ప్రొటీన్ ఉత్పత్తి అవసరమైనంత మేర జరగదు. దీనివల్ల వ్యాధి పీడితులైన పిల్లల్లో కాళ్లు, చేతులు, నడుము, మెడ భాగంలోని కండరాలు నిర్జీవంగా మారతాయి. ఫలితంగా ఆ పసిబిడ్డలు శాపగ్రస్థమైన బాల్యాన్ని అనుభవిస్తారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిస్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలోనే ఇది అత్యంత ఖరీదైన ఔషధం. ఇది మనదేశంలో దొరకదు. విదేశాల నుంచి తెప్పించుకోవాల్సి ఉంటుంది. అయితే బిడ్డ పుట్టిన రెండేళ్ల లోపే దీన్ని తీసుకోవాలి. ఇది అంత ఈజీగా ఇవ్వరు. మెడికల్ ప్రిస్క్రిప్షన్, లేదా పిల్లల వైద్యుడి నుంచి ఒక లేఖను పంపితే వారు పరిశీలించి ఇంజక్షన్ ఇచ్చేందుకు అనుమతిస్తారు. ఇప్పటికే ఇలాంటి కేసులు మన దేశంలో చాలానే వెలుగు చూశాయి. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా విరాళాల ద్వారానే ఆ ఇంజక్షన్ తెప్పించుకుని తమ చిన్నారి ప్రాణాలను కాపాడుకున్నారు.

## ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడటం గర్వంగా ఉంది
### కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో పురందేశ్వరి



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆస్ట్రేలియా జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో ఎంపీ పలు అంశాలను ప్రస్తావించారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ( సీపీఎ) సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ పార్లమెంటరీ దేశాల ప్రతినిధులతో కలిసి ఉండటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సదస్సులో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశంలో చేపడుతున్న సానుకూల, ఖచ్చితమైన అంశాలను సవివరంగా వివరించడానికి ఈ సదస్సు ద్వారా మంచి అవకాశం దొరికిందని వెల్లడించారు. 8వ తేదీ వరకు కాన్ఫరెన్స్ చర్చల్లో పాల్గొంటామని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. కాగా.. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగే 67వ కామన్‌వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్(సీపీసీ)లో పాల్గొనేందుకు కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్‌పర్సన్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి శనివారం (నవంబర్ 2) బయలుదేరి వెళ్లారు. ఈ కాన్ఫరెన్స్‌లో 50కిపైగా దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.. అలాగే మన దేశం నుంచి ఎంపీ పురందేశ్వరి హాజరయ్యారు. మహిళల సమస్యలు, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంపు తదితర అంశాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తారు.

## ఐదు నెలల్లోనే ప్రజలకు చుక్కలు
### విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా మూడు రోజులు నిరసనలు.. వైఎస్ షర్మిల



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు నెలల్లోనే ప్రజలకు చుక్కలు చూపిస్తుందని కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ బుధవారం విజయవాడలో ధర్నాకు దిగి లాంతర్లు చేతపట్టి వినూత్న రీతిలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నందుకు నిరసనగా మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. ఐదు నెలల పాలనలోనే ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు చంద్రబాబు అంటూ మండిపడ్డారు. ఇది హై ఓల్టేజీ షాక్ కాకపోతే ఏమిటి అని ప్రశ్నించారు. ఈనెల నుంచి ఆరు వేల కోట్ల భారం ప్రజలపై మోపుతున్నారన్నారు. మరో 11 వేల కోట్ల రూపాయల భారం కూడా త్వరలోనే ప్రజలపై మోపేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మొత్తం 17 వేల కోట్ల రూపాయలను ప్రజల నుంచి విద్యుత్ ఛార్జీల పేరుతో వసూలు చేయబోతున్నారన్నారు. "ప్రజలు ఏం పాపం చేశారు.. మీకు ఓట్లు వేసి గెలిపించడమే పాపమా" అంటూ నిలదీశారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారని... 35వేల కోట్ల భారం మోపారని చంద్రబాబు ఏడ్చినంత పని చేశారన్నారు. టీడీపీ అధికారంలో ఉంటే ఈ భారాలు ఉండేవి కాదని, 30 శాతం ఛార్జీలు తగ్గించే వాళ్లమని నాడు చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు.

# సైబర్ నేరగాళ్ళ ఉచ్చుతో జాగ్రత- ఎస్పీ శరత్ చంద్ర పవార్..

## సైబర్ జాగరుకత దివాస్ కార్యక్రమంతో అవగాహన..




నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్): సైబర్ నేరాలు మారుతున్న కాలానికి అనుగుణంగా, టెక్నాలజిని సైతం ఆసరాగా చేసుకొని, సైబర్ నేరగాళ్లు అనేక మంది అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ ఆదేశాల మేరకు, సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రతినెల మొదటి బుధవారం, సైబర్ జాగురుకత దివాస్ పేరుతో మన చుట్టూ జరుగుతున్న, వివిధ రకాల సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జాగరూక్ సీనియర్ సిటిజన్ కార్యక్రమం పేరుతో, పట్టణ కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ క్రైమ్ డియస్పి లక్ష్మీనారాయణ ఆద్వర్యంలో సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్పి మాట్లాడుతూ, సైబర్ క్రైమ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్యని, సైబర్ నేరాలకు చదువుకున్న వారు సైతం అనేక మంది గురవుతున్నారని, సైబర్ నేరగాళ్లు మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ప్రభుత్వ పథకాలు, నకిలీ కరెంట్ బిల్స్, ఆన్లైన్ లో కొరియర్, లోన్ యాప్స్, వంటి వివిధ రకాల ఏపికే ఫైల్స్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతూ, అమాయక ప్రజలను సైబర్ బాధితులుగా చేస్తున్నారన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో గుర్తు తెలియని కొత్త ఫోన్ నెంబర్ల నుండి, పరిచిత వ్యక్తి వీడియో కాల్ చేసి, ఆ వీడియోను రికార్డు చేసి బెదిరించడం, పోలీసు అధికారులమని, కస్టమ్స్ అధికారులమని కాల్స్ వస్తే భయపడవద్దని, ఏ పోలీసు అధికారి వీడియో కాల్ చేయరని ప్రజలు గుర్తించాలన్నారు. సోషల్ మీడియాలో ఏదైనా కొత్త లింక్ ఓపెన్ చేసే ముందు, ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని, కొరియర్, పార్సిల్ పేరుతో వచ్చిన ఫోన్ లకు ఓటిపి చెప్పవద్దని అన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు మారువేషంలో పొంచి ఉంటారని, సైబర్ మోసాల నుండి తప్పించుకోవడానికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి కాని, NCRP పోర్టల్ https://www.cybercrime.gov.in / నందు లాగిన్ అయి ఫిర్యాదు కానీ నమోదు చేయాలన్నారు.



# నంబి గురుస్వామి ఆశీస్సులు అందరి పై ఉండాలి....!

## నంబిగురుస్వామికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ సామ పద్మవెంకట్ రెడ్డి...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** నంబి గురుస్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని మాజీ సర్పంచ్ సామ పద్మవెంకట్ రెడ్డి అన్నారు.కార్తీక మాసాన్ని పురస్కరించుకొని బుధవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామం శివారులో ఉన్న నమ్మినవారికి కొంగుబంగారంగా నిలుస్తున్న నంబి గురుస్వామికి మాజీ సర్పంచ్ సామ పద్మవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా భక్తులతో కలిసి ఉమ్మెంతల పీఠాధిపతి వెంకట దాస చార్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో భజన మండలి సభ్యులు నంబి గురుస్వామి నామస్మరణతో రాకంచెర్ల కీర్తనలు వినిపించారు.అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పద్మవెంకటరెడ్డి ఏర్పాటు చేశారు.ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, కిసాన్ సేల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల ప్రజలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ బీసీ సభలో తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై యూత్ కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ బీసీ సభలో పాల్గొన్న తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ యువజన నాయకులు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. బీసీ సమస్యల గురించి చర్చించడానికి వచ్చిన మల్లన్న సభలో స్థానిక ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి చివరి ఓసి ఎంఎల్ఏ, చివరి ఓసి ముఖ్యమంత్రి అంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ నాయకుల ఆగ్రహానికి కారణమయ్యాయి. ఈ వ్యాఖ్యలపై మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షైక్ అజహర్ మాట్లాడుతూ..మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ మర్యాదలను కించపరుస్తున్నాయి అని పేర్కొన్నారు.బీసీ సమస్యలు, బీసీ కమిషన్ ఏర్పాటును చర్చించాల్సిన ఈ సభలో మల్లన్న వ్యక్తిగత విమర్శలకు దిగడం సిగ్గుచేటు" అని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణలో తనకోసం మంత్రి పదవి కాంక్షతో బీసీ కార్డు వాడుకుని,తనకు సహకరించిన నాయకులపై విమర్శలు చేయడం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు.మల్లన్న తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని అజహర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు షేక్ సికిందర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవ్,పట్టణ యువజన నాయకులు జాస్తి అమర్,దామరచర్ల యువజన అధ్యక్షుడు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేతో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు

### కులగణనతో అన్ని వర్గాలకు సమన్యాయం । కె ఎల్ ఆర్

### సమగ్ర సర్వేకు నియోజకవర్గ ప్రజలు సహాకరించాలి । కె ఎల్ ఆర్



**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** సమగ్ర సర్వే ద్వారా పేదలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ వస్తాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాల్టి నుంచి కులగణనను అధికార యంత్రాంగం ప్రారంభించిందన్నారు. ఈనెల 30 నాటికి పూర్తి అవుతుందని కేఎల్ఆర్ అన్నారు.ప్రజల సామాజిక,ఆర్థిక, రాజకీయాల్లో వెనుకబాటు లేకుండా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు లక్ష్మారెడ్డి.కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ కులగణనపై దిశానిర్ధేశం చేశారని అందువల్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కుటుంబ సర్వేకు చర్యలు చేపట్టినట్లు కిచ్చెన్న తెలిపారు.స్టికర్స్ వేసిన ఇళ్లకు ముందుగానే సమాచారం ఇచ్చి ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లు వస్తారని అందువల్ల పూర్తి సమాచారంతో రెడీగా ఉండాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.కులగణన పూర్తి చేశాక జనాభా దామాషా ప్రకారం లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని... ఏ వర్గం నష్టపోకుండా ఉండేందుకే ఈ సమగ్ర సర్వే ఉపయోగపడుతుందన్నారు కేఎల్ఆర్.

# బిఆర్ఎస్ మండల కన్వీనర్, కో కన్వీనర్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 06 (క్రైమ్ మిర్రర్):** భద్రాచలం మండల బిఆర్ఎస్ నూతన కన్వీనర్ గా ఆకోజు సునీల్ కుమార్, కో .కన్వీనర్ గా రేపాక పూర్ణచంద్రరావు నియామకం పట్ల భద్రాచలం మండల బిఆర్ఎస్ యువజన నాయకుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో సునీల్ కుమార్ పూర్ణచంద్రరావు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వ హామీలు అమలు కొరకు కార్యాచరణ రూపొందించాలని ఆకాంక్షించి శాలువాతో సత్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోలారాజు ,కావూరి సీతామహాలక్ష్మి, అంబటి కర్ర కృష్ణ ,లంకపల్లి విశ్వనాథం, పసుపులేటి రమేష్. అయినాల రామకృష్ణ, బిఆర్ఎస్ యువజన నాయకులు డానియల్ ప్రదీప్, బద్ది బాబి, గోసుల వెంకట శ్రీనివాస్, గుంజ సాయిరాం, ఆపోజిట్ పృద్వి వింజం నాగసాయి, మల్లెల నాని, గోళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# కులగణన సర్వేకు ప్రజలందరూ సహకరించండి..

## చర్ల తహసిల్దార్ శ్రీనివాస్

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 06 (క్రైమ్ మిర్రర్ ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన కుల గణణ సర్వే చర్ల మండలంలో బుధవారం ప్రారంభమైందని మండల తహశీ ల్దార్ శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో తెలిపారు. మండలంలో 88 మంది ఎన్యూ మరేటర్స్, 9 మంది సూపర్ వైజర్ తో సర్వే ప్రారంభ మైందని తెలిపారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్స్ చొప్పున మండల వ్యాప్తంగా సర్వే ప్రారం భించామని తెలిపారు. ఈ సర్వేలో 56 ప్రశ్నలు 25 అనుబంధాలకు సమాధానా లు కుటుంబ సభ్యులచే పూర్తి చేయాల న్నారు. ఈ సమగ్ర కులగణన సర్వేకు ఎన్యూమరేటర్స్ ప్రతి ఇంటి కి వచ్చి కుటుంబ సర్వే నిర్వహిస్తారని ప్రజలం దరూ ఎన్యూమరేటర్స్ సూపర్వైజర్స్ కు సహకరించాలని కోరుతున్నారు.

# మండలంలో ఊర కుక్కల బీభత్సం..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని ఆయా గ్రామాలలో ఊర కుక్కల సంఖ్య రోజురోజుకి పెరుగుతూ వస్తుంది.. ఈ మధ్య కాలంలోనే కుక్కల దాడిలో మృతి చెందిన వార్తలు రాష్ట్ర వ్యాప్తంగా హల్ చల్ చేసిన విషయం అందరికి తెలిసిందే. చిన్న పిల్లలు, వృద్ధులపై దాడి చెయ్యటం, వాహనాలకు అడ్డం వెళ్తూ రోడ్డు ప్రమాదాలకు కారణం కావటం మనం తరచూ చూస్తూనే ఉంటాము.. ఇన్ని జరుగుతున్నా కానీ, ప్రభుత్వం కుక్కల సంతాన నివారణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం, కనీసం మండల, గ్రామ అధికారులు వీటిని సమస్యగా గుర్తించకపోవటం ప్రజలకు ఇబ్బందిగా మారింది.. మండలంలో లెంకలపల్లి, ఖమ్మగూడెం, భీమనపల్లిలో ఎక్కువ సంఖ్యలో కనపడే జింకల మాదిరిగా, ప్రతి గల్లీలో పదేసి కుక్కలు కనపడుతూనే ఉంటాయి. ఈ కుక్కల బెడదతో స్త్రీలు, వృద్దులు, వాహనదారులు బయటికి రావడానికే బయపడిపోతున్నారు.. ఈ సమస్యను ఇప్పటికే పలు గ్రామపంచాయతి అధికారుల చెవిలో యువత సమాచారం అందించినప్పటికి, చర్యలు మాత్రం శూన్యమనే చెప్పుకోవాలి.. ప్రధానంగా మర్రిగూడ, వట్టిపల్లి గ్రామాలలో ఈ కుక్కల సంఖ్య అధిక మోతాదుకు మించిపోయిందనే చెప్పుకోవాలి. కుక్కలు గర్భం దాల్చకుండా, ఎక్కువ సంఖ్య ఉన్న దగ్గరి నుండి వేరొక్క చోటుకు పట్టుకెళ్లడం వల్ల ఈ సమస్యను అదుపు చేయవచ్చని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా జిల్లా ఉన్నత అధికారులు, మండల అధికారులు ఈ సమస్యపై దృష్టిపెట్టాలని, లేదంటే రానున్న రోజుల్లో జుట్టుకో కుక్క పుట్టుకు వచ్చి, అనేక ప్రమాదాలకు దారి తీస్తాయని అంటున్నారు..

# వంద శాతం ఇంటింటి చెత్త సేకరించాలి

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర





**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని 20వ వార్డులోని ఎన్ఎఫ్‌సి కాలనీ, 21వ వార్డులోని ఇందిరమ్మ కాలనీ, 22వ వార్డులోని బ్యాంక్ కాలనీలలో తడి, పొడి చెత్త సేకరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి, కార్మికులకు ఆయన పలు సూచనలు సలహాలు అందజేశారు. వంద శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు నరేందర్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.